RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 27 మార్చ్ 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ. 2.00 | సంపుటి:21 | సంచిక:250

### శ్రీరామనవమి శుభాకాంక్షలు



రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి సీతారాముల ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. భద్రాద్రి రామాలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.351 కోట్లు కేటాయించామన్నారు. భద్రాద్రి శ్రీరాముని క్షేత్ర ప్రాధాన్యం దేశమంతటికీ చాటేలా ఘనంగా నవమి వేడుకలు జరుపుకోవాలన్నారు. భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# విద్యావైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత

## శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే, నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి, అవసరమైతే మరిన్ని నిధులను సమకూర్చుతామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పేదల వైద్యానికి ఎక్కడా నిధుల కొరత లేకుండా ఇప్పటివరకు అత్యధికంగా నిధులు వెచ్చించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం గడిచిన 27 నెలల కాలంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ఓసీ రూపంలో అందించిన ఆర్థిక సహాయానికి సంబంధించిన గణాంకాలను శాసనసభ ముందు వివరించారు.

శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని అనేక అంశాలను తెలిపారు. "రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే (ూఇఇఇఖఅ ూబీతీలవఎ) లెక్కల ప్రకారం తెలంగాణలోని 1.15 కోటి కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయబోతున్నాం. పేదలకు జీవిత బీమాను అందించి పేదల్లో ధీమా కల్పించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెడుతున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4,500 కోట్ల రూపాయలు పేదల వైద్యం కోసం ఖర్చు చేశాం. గడిచిన 27 నెలల కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (అఓఖీఈ) కింద 2046 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 2,400 కోట్లు మొత్తంగా 4,500 కోట్ల రూపాయలు పేదల వైద్యం కోసం ఖర్చు చేశాం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుంచి 6వ డిసెంబర్ 2023 వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా సగటున 52 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. అదే ఇప్పుడు ప్రజా ప్రభుత్వం సగటున ప్రతి నెలా 89 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది.

గత ప్రభుత్వం బకాయిల భారాన్ని మాపై పెట్టింది. గత ప్రభుత్వం నుండి రాజీవ్ ఆరోగ్యశ్రీలో వారసత్వంగా వచ్చిన భారం ?600.27 కోట్లు. అందులో ప్రభుత్వ ఆసుపత్రులకు ?240.11 కోట్లు, ప్రైవేటు ఆసుపత్రులకు ?360.16 కోట్ల బకాయి ఉంది. ఆ భారాన్ని మోస్తూనే.. రాజీవ్ ఆరోగ్యశ్రీ ?5 లక్షల నుంచి ?10 లక్షలకు పెంచామని అన్నారు.

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

**సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు**
**ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం**
**ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్,**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

మిగతా 2లో

# అసెంబ్లీ జరుగుతుంటే ఆటలేంటి? ప్రభుత్వంపై కేటీఆర్ సెటైర్లు

వార్తా 2 లో

## గద్దర్ భార్యను పరామర్శించిన ఉపముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్ దివంగత ప్రజా గాయకుడు గద్దర్ సతీమణి విమల గాల్ బ్లాడర్ సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, గురువారం నాడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. అయన వెంట మంత్రి పొన్నం ప్రభాకర్ వున్నారు.

విమల ఆరోగ్య పరిస్థితిపై నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తో మాట్లాడి, అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విమల కు ప్రభుత్వం తరఫున మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# ఏపీలో మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు ఘోర ప్రమాదం





మార్యాపురంలో ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు ఘోర ప్రమాదం జరిగింది. టిప్పర్ లారీని ఢీకొని బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఘటనలో పది మంది సజీవ దహనం అయ్యారు. మార్కాపురం జిల్లాలోని రాయవరం సమీపంలో ఉన్న క్వారీల వద్ద టిప్పర్ లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. క్షణాల్లోనే మంటలు వ్యాపించి బస్సు, లారీ పూర్తిగా దగ్ధమైయ్యాయి. నిర్మల్ నుంచి నెల్లూరుకు హరికృష్ణ ట్రావెల్స్ కు చెందిన ఈ బస్సు వెళుతు?వొ. ఘటన సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.

## మార్కాపురం బాధితులకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం

అమరావతి మార్కాపురం జిల్లా రాయవరం బస్సు ప్రమాద బాధితులకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రటించింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు, గాయపడిన వారికి రూ. 2 లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర మంత్రిమండలి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేసింది.

## నీళ్ల కొరత, ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు తీర్చాలి భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే గండ్ర

హైదరాబాద్నీళ్ల కొరత, ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు తీర్చాలంటూ భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అసెంబ్లీలో కోరారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యి, బేస్మెంట్ నిర్మించిన తరువాత ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారు. నా నియోజకవర్గంలో పలు ప్రాంతాలకు నీళ్లు లేక పొలాలు ఎండిపోతున్నాయని అయన అన్నారు.

## ఏపీ బస్సు ప్రమాదంపై రాష్ట్రపతిగ్భ్రాంతి



మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే.. మాజీ సీఎం జగన్ రెడ్డి కూడా తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, బాధిత కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# రేవంత్ రెడ్డిగ్భ్రాంతి



హైదరాబాద్ నిర్మల్ నుంచి బయలుదేరి నెల్లూరుకు వెళ్తున్న ఒక ప్రైవేట్ బస్సు మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైన ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ప్రమాదంలో గాయపడిన వారికి తగిన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆంధ్రప్రదేశ్ సీఎస్ తో మాట్లాడారు.

## మార్కాపురం జిల్లాలో రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబుగ్భ్రాంతి



అమరావతి, మార్చి 26 మార్కాపురం జిల్లా, రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై ముఖ్యమంత్రి సమాచారం తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ నుంచి నెల్లూరుకు హరికృష్ణ ట్రావెల్స్ కు చెందిన ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మరో 20 మందిని తక్షణమే వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మృతుల సంఖ్యపెరిగే అవకాశం ఉందన్న సమాచారంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

# పాటిఘనాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

## బుధవారం పరిశీలన.. గురువారం ఆక్రమణలు తొలగింపు

## 47840 గజాల పార్కులు, రహదారులకు విముక్తి

**సంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం పాటిఘనాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. 92 ఎకరాల పరిధిలో వేసిన లే ఔట్‌లో పార్కులతో పాటు రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను భారీయెత్తున స్వాధీనం చేసుకుంది. సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు అందింది.. బుధవారం క్షేత్రస్థాయిలో హైడ్రా అధికారులు పరిశీలించారు.. గురువారం ఆక్రమణలను తొలగించారు. పాటిఘనాపూర్‌లో 92 ఎకరాల మేర ఆనందనగర్ కాలనీ పేరిట లే ఔట్‌ను 1980లో వేశారు. 1109 ప్లాట్లతో ఉన్న లే ఔట్‌ను తర్వాత వ్యవసాయ భూమిగా చిత్రించి పాస్‌బుక్‌లు సృష్టించి వేరేవాళ్లకు అమ్మకాలు చేపట్టినట్టు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి లే ఔట్‌ను నిర్ధారించారు. లే ఔట్ ప్రకారం రహదారులు, పార్కుల స్థలాలు కబ్జాలైనట్టు గుర్తించారు. పార్కులు, రహదారులు కలిపి మొత్తం 47840 గజాల మేర ప్రీకాస్ట్ బ్రిక్స్‌తో వేసిన ప్రహరీలతో పాటుషెడ్డులను హైడ్రా అధికారులు తొలగించారు. పార్కు స్థలాలుగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేశారు. రహదారులుగా పేర్కొంటూ హద్దులు నిర్ధారించారు. పార్కు స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేశారు.




# క్రిశాంక్‌ను పరామర్శించిన కేటీఆర్, మల్లారెడ్డి, పద్మారావు



తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TSz€n) మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఇటీవల పికెట్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన ధర్నాలో దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా జరిగిన ప్రమాదంలో క్రిశాంక్ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం పికెట్‌లోని తన నివాసంలో చికిత్స పొందుతున్న క్రిశాంక్‌ను కేటీఆర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రిశాంక్ కుటుంబ సభ్యులతో ముచ్చటించిన కేటీఆర్, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలనే డిమాండ్‌తో క్రిశాంక్ చేపట్టిన 'లక్ష సంతకాల సేకరణ' కార్యక్రమం విజయవంతం కావడం పట్ల కేటీఆర్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా సమస్యలపై క్రిశాంక్ చూపుతున్న చొరవను అభినందించిన కేటీఆర్, గాయం దృష్ట్యా మరికొద్ది రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ పరామర్శలో కేటీఆర్ వెంట మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తదితర ముఖ్య నేతలు ఉన్నారు.

# సాంకేతికత సంస్కృతి సమ్మేళనం

# శ్రీ చైతన్యోత్సవ్




**ఖమ్మం ప్రతినిధి మార్చి 26 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రోజు కలర్స్ అఫ్ సెలెబ్రేషన్స్ లో భాగంగా ప్రముఖ గాయకుడు హేమచందర్ తన లైవ్ మ్యూజిక్ తో రెండు గంటల ప్రదర్శన తో విద్యార్థులను అలరించారు.

ఆయన పాడిన పాటలకు విద్యార్థులు ఉత్సాహంగా నృత్యం చేస్తూ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహ భరితంగా మార్చారు మొత్తం ప్రాంగణం ఉత్సాహ కేరింతలతో మార్మోగింది ఈ సందర్భంగా కళాశాల లో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా తెలంగాణ స్టేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు చైర్మన్ పుల్లయ్య మాట్లాడుతూ ప్రపంచంలో వేగంగా జరుగుతున్న సాంకేతిక మార్పులను ఇంజనీరింగ్ విద్యార్థులు అర్థం చేసుకోవాలని సూచించారు.

సెమికండక్టర్స్, ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైబర్ సెక్యూరిటీ డేటా అనలిటిక్స్ వంటి రంగాలలో నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా ప్రపంచ స్థాయి అవకాశాలను అంది పుచ్చుకోవచ్చని తెలిపారు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు సమాజానికి ఉపయోగపడేలా ఉన్నాయని వాటిలో సృజనాత్మకత ప్రతిబింబించిందని అభినందించారు కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించాలంటే పట్టుదల కృషి సమయపాలన ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు ఈ శ్రీ చైతన్యోత్సవ్ ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించుకునే అవకాశం కలిగిందని, సాంకేతిక మరియు సాంస్కృతిక రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కళాశాల ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో తానా ప్రతినిధి జయశేఖర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రపంచం వేగంగా మారుతోంది అని కొత్త టెక్నాలజీలు ఆవిష్కరణలు ప్రతి రోజు వస్తున్నాయి అని, ఈ మార్పులను అర్థం చేసుకొని, వాటిని నేర్చుకుని మీరు మీ భవిష్యత్తును నిర్మించుకోవాలి అని మంచి




ఇంజనీర్స్ గా మంచి మనుషులుగా ఎదగి దేశానికి సమాజానికి ఉపయోగపడేలా మీ ప్రతిభను వినియోగించాలి అని స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్, ఇన్నోవేషన్ వంటి వాటి పై శ్రద్ధ పెట్టాలని అన్నారు కళాశాల డైరెక్టర్ డాక్టర్ రావ్ తేజ మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు సమాజం పట్ల విద్యార్థులు తమ బాధ్యతను గుర్తించాలన్నారు. మంచి విలువలు, నైతికతతో ముందుకు సాగాలని సోషల్ మీడియాను సమయాన్ని వృథా చేసే సాధనంగా కాకుండా జ్ఞానం పెంపొందించుకునే సాధనంగా వినియోగించుకోవాలని సూచించారు కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇలాంటి ఈవెంట్స్ ద్వారా టీమ్‌వర్క్, లీడర్‌షిప్ నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొనాలని తెలిపారు. శ్రీ చైతన్యోత్సవ్ లో భాగంగా అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు సందర్శించడం, రక్తదానం వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మానవతా విలువలను పెంపొందిస్తున్నామని చెప్పారు. ప్రతి విద్యార్థి టెక్నికల్, కల్చరల్, స్పోర్ట్స్ మరియు సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రత్యేకంగా కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు కళాశాల బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యులు డాక్టర్ పన్నాల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాలు విద్యార్థులలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తాయని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సామాజిక సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు ఈ కార్యక్రమం లో వర్ధమాన నటుడు కిషోర్ దాస్ ఎందరో మహానుబాబులు సినీ హీరో తల్లాడ సాయి కృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ టెక్నికల్ ఈవెంట్స్ మరియు ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదగా బహుమతి ప్రధానం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ, డి జి మ్ చేతన్ అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్, ఏవో వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ ఏ జి మ్ లు బ్రహ్మం, గోపాల్ కృష్ణ ప్రకాష్ మరియు వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ జ్యోతి డాక్టర్ ప్రణతి డాక్టర్ చార్యులు శ్రీకుమార్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ పదిలం

## దేశంలోనే మొదటిసారి మహిళలకు ఆస్తిలో సమానహక్కు

## ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన

## సమగ్ర ప్రణాళికతో ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం

## పెద్ద ఎత్తున పరిశ్రమల రాకతో కుప్పానికి మహర్ధశ

## 3వ రోజ కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి





కుప్పం, మార్చి 26: పరిశ్రమల రాకతో కుప్పానికి మహర్దశ పట్టబోతోందని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ధిష్ట ప్రణాళికలు రూపొందించారని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా 3వ రోజు భువనేశ్వరి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా శాంతిపురం మండలం శివ పురంలోని నివాసంలో స్థానిక నేతలతో నారా భువనేశ్వరి బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం శాంతిపురంలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఆ తర్వాత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఐటీడీపీ కార్యకర్త రవి కుటుంబసభ్యులను నారా భువనేశ్వరి పరామర్శించారు. రామకుప్పం, మణేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించారు. రామకుప్పంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామకుప్పం మండలం బల్ల గ్రామంలో మహిళలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. అనంతరం రామకుప్పంలో టీడీపీ కార్యకర్త ముజాహిద్ ఇంటికి వెళ్లి కుటుంసభ్యులతో మాట్లాడారు. సంక్షేమ కార్యక్రమాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి రామకుప్పం మండలం గోవిందపల్లి గ్రామానికి వెళ్లిన నారా భువనేశ్వరి ఇటీవల మరణించిన టీడీపీ కార్యకర్త ఆనంద్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ హయాంలో మహిళాభ్యున్నతికి బాటలుకుప్పం నియోజకవర్గం రామకుప్పంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో కిలోమీటరు మేర వారితో పాటే భువనేశ్వరి కలిసి నడిచారు. విగ్రహావిష్కరణ అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం స్థాపించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు రూ. 2 కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్. మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారు. రిజర్వేషన్లు కల్పించారు. ప్రత్యేకంగా మహిళల కోసం పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. డ్వాక్రా స్థాపించి మహిళల ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లు ప్రవేశపెట్టారని నారా భువనేశ్వరి అన్నారు. అనంతరం రామకుప్పంలోని డాక్టర్ బి.ఆర్. అంబేర్కర్ విగ్రహానికి భువనేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు. కుప్పం అభివృద్ధికి సమగ్ర ప్రణాళికరామకుప్పం మండలం బల్ల గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ...ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు గారు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర, స్వర్ణ కుప్పం లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం చంద్రబాబు గారి సమర్థ నాయకత్వానికి నిదర్శనం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ , అనకాపల్లి జిల్లాలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటవుతున్నాయి. చంద్రబాబు గారిని 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కుప్పం ప్రజలకు రుణపడి ఉంటాం. కుప్పానికి పరిశ్రమల రాకతో స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఆర్థిక సాయం చేస్తున్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు. పేదలకు ఆరోగ్య భరోసా కల్పించేందుకు సంజీవని ప్రాజెక్టు తెచ్చారు. ఇళ్లపై సోలార్ ప్యానెల్స్, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. హంద్రినీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చారు. డ్వాక్రా స్థాపించి మహిళలకు ఆర్థిక భద్రత కల్పించారు. కుప్పంలో ఎలీప్ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. చంద్రబాబు గారికి ప్రజలే ముఖ్యమని, సాయం కోసం వచ్చిన వారు ఏ పార్టీ అని ఆలోచించరని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటారని నారా భువనేశ్వరి తెలిపారు.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

రాబోయే రోజుల్లో వడ్డెర కులస్థులకు ఏ పార్టీ రాజకీయ వాటా కల్పిస్తుందో వారికే అండగా యావత్ వడ్డెర జాతి నిలుస్తుందని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్ అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు దరుగుల మైసయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు వి.తిరుమల దేవి, జాతీయ యువజన అధ్యక్షుడు వేముల లోకేష్లు మాట్లాడుతూ... వడ్డెరలు గతంలో ఎస్టీ జాబితాలో ఉండేవారని కొంతమంది తమపై కుట్రపన్ని బీసీ ఏ లోకి చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరిగి వడ్డెర కులస్థులను ఎస్టీ జాబితాలోకి మార్చాలని డిమాండ్ చేశారు.

## వరంగల్ లో కల్తీ కారం తయారీ కేంద్రంపై దాడులు

వరంగల్ ఎనుమాముల మార్కెట్ సమీపంలోని ఓ ఇండస్ట్రీస్ పై ఆహార నియంత్రణ శాఖ అధికారులు, పోలీసులు మెరుపు దాడులు చేశారు. మిర్చి తొడిమలతో కల్తీ కారం తయారు చేస్తున్నట్లు గుర్తించి,70 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఆహార భద్రతా అధికారులు కృష్ణమూర్తి, మౌనికతో కలిసి సీఐ సురేశ్ ఈ తనిఖీలు చేపట్టారు. నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇక పదవులే.. పదవులు

విజయవాడ, మార్చి 26, రాజకీయం చేయాలంటే అవకాశాలు దక్కాలి. అవకాశాలు దక్కాలంటే రాజకీయం చేయాలి. అయితే ఉన్న పదవుల తక్కువ.. నేతలు ఎక్కువ అన్నట్టు పరిస్థితి ఉండేది. అయితే ఆంధ్రప్రదేశ్లో నియోజకవర్గాల పునర్విభజనతో కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీల సీట్లు మాత్రమే కాదు వందలాది పదవులు పుట్టుకొస్తాయి. వందలాదిమంది కొత్త ముఖాలు రాజకీయాల వైపు వస్తాయి. ఆర్థికంగా ఉన్నవారు.. పారిశ్రామికవేత్తలు ఇలా అందరూ రాజకీయాల వైపు రావడం ఖాయం. ఎందుకంటే గత 20 ఏళ్లుగా అదే జరుగుతోంది. ఇప్పుడు ఈ పదవుల పెంపుతో సైతం అదే జరగనుంది.ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. పునర్విభజనతో మరో 80 సీట్లు పెరుగుతాయి. పార్లమెంట్ స్థానాలు 25 ఉన్నాయి. మరో 13 వరకు పెరగనున్నాయి. అయితే ఇప్పటివరకు ఎమ్మెల్సీలు ఏపీ నుంచి 52 మంది దాకా ఉండేవారు. వాటి సంఖ్య మరో 25 పెరగనున్నాయన్నమాట. రాజ్యసభ సీట్లు 11 ఉండేవి. అవి ఐదు నుంచి 6 వరకు పెరుగుతాయి. అయితే కేవలం నియోజకవర్గాల పునర్విభజన మాత్రమే కాదు. మున్సిపాలిటీలతో పాటు మండలాలు, పంచాయితీలు కూడా పెరుగుతాయి. అంటే టోటల్ గా వందలాది పదవులు లభించనున్నాయి కొత్తవారికి. అయితే ఇది కొత్తగా ఆశావహులకు చక్కటి అవకాశం కూడా.గత రెండు దశాబ్దాలుగా రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. అప్పట్లో పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా చాలామంది నేతలు పార్టీల్లో చేరేవారు. పార్టీల్లో సేవలు అందించేవారు. వారి సేవలను గుర్తించి పదవులు ఇచ్చేవారు. ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు. ఆర్థికంగా బలమైన వారికి అవకాశాలు దక్కుతున్నాయి. పార్టీ కోసం పని చేసే వారికి చాలా తక్కువ అవకాశాలు లభిస్తున్నాయి. రాజకీయం డబ్బుమయంగా మారడంతో నిజమైన రాజకీయాలు చేసే వారు కూడా పక్కకు తప్పుకుంటున్నారు. కేవలం డబ్బుతో రాజకీయం చేసిన వారు కూడా ఉన్నారు. అయితే ఇప్పుడు ఏపీలో పదవులు పెరగడంతో కొత్తవారికి అవకాశం కలుగుతుంది. చాలామంది నేతలు ఇప్పటినుంచే తమను తాము ప్రమోట్ చేసుకుంటున్నారు. నియోజకవర్గస్థాయి నేతలుగా మారుతున్నారు. పునర్విభజనతో పెరగనున్న పదవులతో కొత్తవారికి చాలా అవకాశాలు పుష్కలం.. అయితే అందులో సద్వినియోగం చేసుకునేది కొందరే. ఎందుకంటే అందరికీ అవకాశాలు రావు కూడా. అయితే అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే మాత్రం రాజకీయాల్లో రాణించడం చాలా సులువు. అయితే ఇప్పటివరకు రాజకీయాల్లో రాణించిన వారు ఒక ఎత్తు అయితే.. పునర్విభజనతో మరికొంతమంది తెరపైకి వచ్చే ఛాన్స్ మాత్రం కనిపిస్తోంది.

# 11 నగరాల్లో ఈ బస్ సౌకర్యం

తిరుపతి, మార్చి 26, ఏపీకి కేంద్రం నుంచి ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. కేంద్రం అందిస్తోన్న పీఎం ఈ-బస్ సేవా పథకంలో భాగంగా మొదటి దశలో 11 నగరాల్లో 750 విద్యుత్ బస్సులు రాబోతున్నాయని సీఎస్ సాయిప్రసాద్ తెలిపారు.
ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పీఎం ఈ బస్ సేవా పథకం పూర్తి స్థాయిలో వినియోగానికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.ఆంధ్రప్రదేశ్కు త్వరలోనే 750 విద్యుత్ బస్సులు రాబోతున్నాయన్నారు సీఎస్ సాయిప్రసాద్. ఈ విద్యుత్ బస్సులకు అవసరమైన ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కేంద్రం ఏపీకి పీఎం ఈ బస్ సేవా పథకం కింద 750 బస్సులు కేటాయించిందన్నారు.. వీటిని రాష్ట్రంలోని 11 నగరాల్లో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని అధికారులకు సీఎస్ సూచించారు. ఈ బస్సుల్ని నడిపేందుకు అవసరమైన సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు సీఎస్.
రాష్ట్రంలో విద్యుత్ బస్సులు అందుబాటులోకి వస్తే.. ఇంధన పొదుపుతో పాటుగా కాలుష్యం నియంత్రణలో ఉంటుందన్నారు. విద్యుత్ బస్సులకు కావాల్సిన మౌలిక వసతుల కోసం మొత్తం 12 డిపోల పరిధిలో 129.51 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు రవాణాశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు. ఈ నిధుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం భరిస్తున్నాయ్యారు.
ఈ విద్యుత్ బస్సుల్ని విశాఖపట్నం, కాకినాడ, రాజమహేంద్రవరం, విజయవాడ, అమరావతి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు నగరాల్లో ఈ-బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు ఆర్టీసీ అధికారులు. ఇప్పటికే తిరుపతిలో 100 విద్యుత్ బస్సులు ప్రవేశ పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే రాష్ట్రంలో 15 ఏళ్లు దాటిన బస్సులను పూర్తిగా తొలగించాలని సీఎస్ అధికారులకు సూచించారు.మరోవైపు ఆర్టీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది.
వారందరికి ఎస్బీఐ జనరల్ హెల్త్ ఇన్స్యూరెన్స్పథకం ప్రారంభమైంది. ఆర్టీసీ ఎండీ ఎన్.బాలసుబ్రమణ్యం బ్రోచర్, సర్క్యులర్ను ఆవిష్కరించారు. ఈ బీమా పథకం ద్వారా ఆకస్మికంగా అనారోగ్య పరిస్థితుల్లో ఉద్యోగులపై ఆర్థిక భారం పడకుండా, మెరుగైన చికిత్స పొందేందుకు ఉపయోగపడుతుందన్నారు ఎండీ. దీనిలో కూడా రెండు పథకాలు (సాప్హైర్ క్లాసిక్ పాలసీ, సాప్హైర్ సూపర్ టాప్అప్ పాలసీ) ఉన్నాయన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు ఈ రెండింటిలో ఏదైనా ఎంపిక చేసుకోవచ్చు. ఆర్టీసీ ఉద్యోగి, భార్య/భర్త, వారి ఇద్దరు పిల్లలు వైద్యం పొందొచ్చు.
ఈ పాలసీలో రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు కవరేజ్.. ఒకసారి చేరితే, ఉద్యోగ విరమణ తర్వాత కూడా కొనసాగించొచ్చు.

# జనసేపు వైపు నేతల చూపు

కాకినాడ, మార్చి 26, దేశవ్యాప్తంగా లోక్సభ, అసెంబ్లీ సీట్ల పెంపుతో ఏపీ పొలిటికల్స్లో సరికొత్త డిస్కషన్ స్టార్ట్ అయింది. ఏపీలో 175గా ఉన్న అసెంబ్లీ స్థానాలు 269కి, 25 లోక్సభ సీట్లు 38కి పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. సీట్ల పెరుగుదల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికే ఎక్కువ ప్లస్ పాయింట్ అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. 175 సీట్లలో 164 సాధించిన కూటమి, 269 సీట్లలో 135 మ్యాజిక్ ఫిగర్ను ఈజీగా చేరుకోవచ్చని అంచనాలు ఉన్నాయి. అధికారంలో ఉన్న కూటమి పునర్విభజనను తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉంది. అయితే ఆల్రెడీ 175 నియోజకవర్గాల్లోనే బలమైన అభ్యర్థులు లేక ఇబ్బంది పడుతున్న వైసీపీకి..పెరిగే సీట్లలో క్యాండిడేట్స్ను నిలబెట్టడం, గెలుపు గుర్రాలను ఎంపిక చేయడం పెద్ద సవాల్గా మారే ఛాన్స్ ఉందంటున్నారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపు ఫ్యాన్ పార్టీకి ఇబ్బందికర సిచ్యువేషన్స్ను క్రియేట్ చేయొచ్చన్న చర్చ జరుగుతోంది.టీడీపీలో టికెట్ ఆశావహులు ఎక్కువగానే ఉంటారు. గత ఎన్నికల్లోనే తమకు సీటు ఇవ్వలేదని అలిగిన నేతలు..సీటు త్యాగం చేసి పదవులు దక్కట్లేదన్న అసంతృప్తిలో ఉన్న నేతలు చాలామందే ఉన్నారు. అలాంటి వారికి సీట్ల పెంపుతో అవకాశం దక్కడం పక్కా. కూటమిగా వెళ్లినా సొంత పార్టీ నేతలకు టికెట్ల కేటాయింపు చంద్రబాబుకు ఈజీ కానుంది. గత ఎన్నికలప్పుడు సీట్ల పంపకాల కోసం పడ్డ ఇబ్బందులు ఈసారి ఉండకపోవచ్చు.ఇక 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ సీట్లలో పోటీ చేసి గెలిచి వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించిన జనసేన వచ్చే ఎన్నికల కోసం ఇప్పటినుంచే సమాయత్తం అవుతోంది. యువతకు ఎక్కువ అవకాశాలు ఇచ్చే యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అసెంబ్లీ, లోక్ సభ సీట్ల పెంపు జనసైనికులకు వరంగా మారే అవకాశం ఉంది. అయితే టీడీపీతో పొత్తులో ఉండటంతో తమకు రాజకీయ అవకాశాలు దక్కవేమోనన్న ఆందోళనలో ఉన్న పలువురు జనసేన నేతలకు గతంలోనే క్లారిటీ ఇచ్చారు పవన్.రిజర్వేషన్లు, స్థానిక పరిస్థితులు, పొత్తులను బట్టి టికెట్లు వస్తాయి. సీటు రాని వారికి నామినేటెడ్ పోస్టులు దక్కుతాయంటూ భరోసా ఇచ్చారు. అలా ఆయన మాటే శాసనంగా జనసేన కోసం పని చేస్తున్న వారికి సీట్ల సంఖ్య పెంపు స్వీట్ న్యూస్గా మారనుంది. గత ఎన్నికల్లో జనసేన నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన 21 మందిలో ఎక్కువ మంది కొత్త వాళ్లే. పైగా కార్యకర్త స్థాయి నేతలకు టికెట్ ఇచ్చి చట్టసభల్లో అడుగు పెట్టే అవకాశం కల్పించారు పవన్. రాబోయే ఎన్నికల్లో మరింత మంది యువ నేతలకు అవకాశాలు దక్కనున్నాయి. పైగా మహిళ రిజర్వేషన్లు అమల్లోకి వస్తే వీర మహిళలకు సీట్లు దక్కనున్నాయి. దీంతో ఇప్పుడు అందరి చూపు జనసేన వైపు అన్నట్లుగా మారిపోయింది సీన్.జనసేనలోకి వెళ్తే సీటు గ్యారెంటీ. ఇప్పుడీ ఈక్వేషన్ ఏపీ పాలిటిక్స్లో తెగ ఇంట్రెస్టింగ్గా మారింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశపడుతున్నవారికి జనసేన బెస్ట్ ఆప్షన్గా కనిపిస్తోందట. ఈసారి పొత్తులో భాగంగా జనసేనకు గతంలో కంటే డబుల్, ట్రిపుల్ సీట్లు దక్కుతాయని ఆశావహులు లెక్కలేసుకుంటున్నారు. ఏపీ అసెంబ్లీలో సీట్ల సంఖ్య 269కి చేరితే జనసేనకు యాభై నుంచి డెబ్బై ఎమ్మెల్యే సీట్లు దక్కుతాయనేది కొందరి అంచనా. ఇక లోక్సభ సీట్లు 38కి పెరిగితే..జనసేన పది దాకా లోక్సభ సీట్లలో పోటీ చేసే ఛాన్స్ ఉందనేది ఇంకో లెక్క. ఈ క్రమంలో ఇప్పటి నుంచే జనసేనలో చేరి జనంలోనూ, పవన్ దృష్టిలోనూ పడితే టికెట్ తమకే దక్కుతుందని..వన్స్ పార్టీ బీఫామ్ దక్కితే గెలుపు ఈజీ అవుతుందని మాస్టర్ ప్లాన్ వేసుకుంటున్నారట పలువురు నేతలు.జనసేన తలుపులు తెరిస్తే చాలు గాజు గ్లాస్లో టీ తాగేందుకు తెగ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారట పలువురు లీడర్లు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన నేతలు..జనసేనవైపు చూస్తున్నారట. అసెంబ్లీ, లోక్సభ సీట్ల పెంపు జనసైనికులకు, జనసేనకు నయా జోష్ తెస్తుందన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది.

# చందనోత్సవ ఏర్పాట్లు సిద్ధం ..

విశాఖపట్టణం, మార్చి 26, సింహాచలం లక్ష్మీనృసింహ స్వామి చందనోత్సవం ఏప్రిల్ 20న జరగనుంది.. ఆలయంలో ఏర్పాట్లపై ముందుగానే ప్రభుత్వం దృష్టిపెట్టింది. విశాఖపట్నం జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చందనోత్సవం ఏర్పాట్లపై ఎమ్మెల్యేలు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి సమీక్ష చేశారు. గత అనుభవాల దృష్ట్యా ఈసారి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు మంత్రి స్వామి. చందనోత్సవంలో సాధారణ భక్తులకు పెద్దపీట వేయాలన్నారు. అన్నిశాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనులు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ 17నాటికి చందనోత్సవం టికెట్ల జారీ ప్రక్రియను పూర్తి చేయాలని.. వాహన పాసులు, డ్యూటీ పాసుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.చందనోత్సవానికి సంబంధించి దర్శనాల టికెట్ల విషయంలో ఎలాంటి గందరగోళం లేకుండా చూడాలని ఎమ్మెల్యేలు కోరారు. గతేడాది చందనోత్సవానికి సంబంధించి రాత్రి 11 గంటల వరకు భక్తులకు టికెట్లు ఇవ్వలేదన్నారు. ఈసారి మూడు రోజులు ముందుగా జారీ చేయాలని.. టికెట్ల లెక్క పక్కాగా ఉండాలన్నారు. కలెక్టర్, ఈవోల చేతుల మీదుగా టికెట్లు జారీ చేస్తే బావుంటుందని సూచించారు. అలాగే టికెట్లపై క్యూఆర్ కోడ్, స్లాట్ వివరాలు ఉండేలా చూడాలని కోరారు.చందనోత్సవం రోజు దర్శనాల కోసం వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు కలెక్టర్ హరేంధిరప్రసాద్. రూ.300, రూ.1000, రూ.1500 దర్శన టికెట్లు ఉన్న భక్తులకు విడివిడిగా క్యూ లైన్లు ఉంటాయన్నారు. వీరిలో రూ.1500 టికెట్ ఉన్న భక్తులు మాత్రం భోగమండపం నుంచి స్వామిని దర్శించుకోవచ్చన్నారు. చందనోత్సవం రోజు అప్పన్నకు ముందుగా సుప్రభాత సేవ నిర్వహిస్తారని.. అనంతరం వ్యవస్థాపక ధర్మకర్తలకు తొలి దర్శనం ఉంటుందన్నారు.ఏపీ ప్రభుత్వం, టీటీడీ తరఫున అప్పన్నకు పట్టువస్త్రాలు సమర్పిస్తారని.. వేకువజామున 4.30 గంటల నుంచి వీఐపీ దర్శనాలకు అనుమతిస్తామన్నారు. అంతరాలయ దర్శనాలు కూడా ఉండవని వివరించారు. చందనోత్సవం కోసం వచ్చే భక్తుల కోసం కొండ దిగువన 50 ఆర్టీసీ బస్సుల్ని అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. చందనోత్సవం కోసం అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటామని విశాఖపట్నం సీపీ శంఖబ్రతబాగ్చీ వివరించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్నారు. చందనోత్సవానికి వచ్చే చిన్నారులకు ట్యాగ్లు అమలు చేస్తామన్నారు.

# వారిపై వేటు తప్పదు...

విజయవాడ, మార్చి 26, తెలుగుదేశం పార్టీ ఈసారి కూడా సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లను ఖరారు చేయనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలు 263కు పెరుగుతుండటంతో కనీసం రెండు వందల స్థానాలకు కాస్త అటు ఇటుగా టీడీపీ పోటీ చేసే అవకాశముంది. అయితే ప్రస్తుతమున్న అనుభవంతో ఈసారి మాత్రం పార్టీ విధేయులకు పట్టం కట్టాలని యోచిస్తున్నారని తెలిసింది. గత ఎన్నికల్లో యువకులు, సామాజికవర్గంతో పాటు, వారి ఆర్థిక స్థితిని చూసి టిక్కెట్లను కేటాయించారు. అయితే అది చాలా వికటించింది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు 2024 ఎన్నికల్లో గెలిచి గాడి తప్పుతున్నారు.తాము వేసిన అంచనాలకు వారి పనితీరుకు మధ్య పొంతన లేకుండా పోయింది. సీనియర్ నేతలను పక్కన పెట్టి కొంత తప్పు చేశామని ఇప్పుడు పార్టీ నాయకత్వం పునరాలోచనలో పడింది. కొత్తగా వచ్చిన నేతలకు పార్టీ పట్ల కమిట్ మెంట్ లేకపోవడంతో పాటు క్యాడర్ ను దగ్గరకు తీసుకోకపోవడంతో పాటు తమ వ్యాపారాల పైనే ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు స్పష్టంగా తమకు అందుతున్న వివిధ సంస్థలు, నిఘా నివేదికల ద్వారా అందుతున్నాయి.ఎమ్మెల్యేలు పనితీరు మార్చుకోవాలని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. అయినా చాలా మందిలో మార్పు రావడం లేదు.తాము మొదటి సారి గెలిచి మోనార్క్ లమని భావిస్తూ నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చేరవేయడం లేదన్నది నిర్ధారణ అయింది. అందుకే ఈ సారి ట్రాక్ రికార్డు చూసిన తర్వాత మాత్రమే టిక్కెట్ ఇవ్వాలని చంద్రబాబు, లోకేశ్ లు దాదాపుగా నిర్ణయించినట్లు సమాచారం. నియోజకవర్గాలు ఎక్కువగా ఉన్నందున ఎక్కువ స్థానాలను గెలుచుకోవాల్సిన అవసరం ఏర్పడటంతో ఈసారి అభ్యర్థుల ఎంపికలో దిద్దుబాటు చర్యలతో పాటు సీనియర్ నేతలకుకూడా అవకాశాలు కల్పించడంపై నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలిసింది. మరి ఎన్నికల నాటికి అందే నివేదికలను బట్టి నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు.

# మూడు నెలలు మాడు పగిలే ఎండలు

విజయవాడ, మార్చి 26, అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. సమ్మర్ సుర్రు మంటోంది. తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోయాయి. స్టార్టింగ్ లోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే.. ముందు ముందు మరెలా ఉంటుందో అనే భయం ప్రజలకు కంటి మీద కనుకు లేకుండా చేస్తోందిఈ క్రమంలో ఏపీలో ఎండలకు సంబంధించి ప్రజలను అప్రమత్తం చేసింది ప్రభుత్వం. రానున్న మూడు నెలలు రాష్ట్రంలో తీవ్ర ఎండలు, వడగాల్పుల హెచ్చరిక జారీ చేసింది. ఈ హాట్ సమ్మర్ లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే 40-42శీఅ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని.. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, జలవనరుల శాఖలకు సమన్వయ ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో పశువులకు నీటి తొట్టెలు నింపాలని ఆదేశించారు.కూలీలు ఉదయం 11లోపు పనులు ముగించాలని సూచించారు. పని స్థలాల్లో తాగునీరు, మజ్జిగ, టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ తప్పనిసరి చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, సౌకర్యాలు కల్పించాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కోకు ఆదేశాలు ఇచ్చారు. హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026 అమలు చేయాలన్నారు. స్టేట్, జిల్లా, డివిజన్ స్థాయిలో నోడల్ అధికారులను నియమించనున్నారు. ఎండల తీవ్రతపై ముందస్తు అలర్ట్ లు ఇవ్వాలని ఆర్టీజీఎస్కు ఆదేశాలు ఇచ్చారు. ఎండల తీవ్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 వరకు బయటకు రావొద్దని సూచించారు. వడదెబ్బ ప్రమాదంపై వైద్యులు హెచ్చరికలు జారీ చేశారు. శరీర ఉష్ణోగ్రత పెరిగి ప్రాణాపాయం కలగొచ్చన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో గరిష్టంగా 42.6శీఅ ఉష్ణోగ్రత నమోదైంది. మార్చి నుంచి మే మధ్య వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని అంచనా వేశారు

## మార్కాపురం బస్సు ఘటనగ్రాౢంతి వ్యక్తం చేసిన వైఎస్ జగన్

తాడేపల్లి మార్కాపురం జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంపై వైఎస్సార్సీపీ అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తీవ్రగ్రాౢంతి వ్యక్తం చేశారు. మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో టిప్పర్ , ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత విషాదకరమని వైయస్ జగన్ అన్నారు. ఈ దారుణ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ ప్రమాదం అత్యంత విషాదకరమైందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన అన్ని విధాల సహాయం అందించాలని కోరారు. గాయపడిన వారిని సమీపంలోని మెరుగైన ఆసుపత్రులకు తరలించి, ప్రత్యేక వైద్య బృందాలతో చికిత్స అందించాలన్నారు.ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం ప్రకటించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటన రాష్ట్రాన్ని కలిచివేసిందని, ఇలాంటి దుర్ఘటనలు ఇకపై జరగకుండా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని వైయస్ జగన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

# కనిపించని సమన్వయం

విశాఖపట్టణం, మార్చి 26, తెలుగుదేశం పార్టీ ఈసారి కూడా సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లను ఖరారు చేయనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలు 263కు పెరుగుతుండటంతో కనీసం రెండు వందల స్థానాలకు కాస్త అటు ఇటుగా టీడీపీ పోటీ చేసే అవకాశముంది. అయితే ప్రస్తుతమున్న అనుభవంతో ఈసారి మాత్రం పార్టీ విధేయులకు పట్టం కట్టాలని యోచిస్తున్నారని తెలిసింది. గత ఎన్నికల్లో యువకులు, సామాజికవర్గంతో పాటు, వారి ఆర్థిక స్థితిని చూసి టిక్కెట్లను కేటాయించారు. అయితే అది చాలా వికటించింది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు 2024 ఎన్నికల్లో గెలిచి గాడి తప్పుతున్నారు.వేసిన అంచనాలకు వారి పనితీరుకు మధ్య పొంతన లేకుండా పోయింది. సీనియర్ నేతలను పక్కన పెట్టి కొంత తప్పు చేశామని ఇప్పుడు పార్టీ నాయకత్వం పునరాలోచనలో పడింది. కొత్తగా వచ్చిన నేతలకు పార్టీ పట్ల కమిట్ మెంట్ లేకపోవడంతో పాటు క్యాడర్ ను దగ్గరకు తీసుకోకపోవడంతో పాటు తమ వ్యాపారాల పైనే ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు స్పష్టంగా తమకు అందుతున్న వివిధ సంస్థలు, నిఘా నివేదికల ద్వారా అందుతున్నాయి.ఎమ్మెల్యేలు పనితీరు మార్చుకోవాలని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. అయినా చాలా మందిలో మార్పు రావడం లేదు.తాము మొదటి సారి గెలిచి మోనార్క్ లమని భావిస్తూ నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చేరవేయడం లేదన్నది నిర్ధారణ అయింది. అందుకే ఈ సారి ట్రాక్ రికార్డు చూసిన తర్వాత మాత్రమే టిక్కెట్ ఇవ్వాలని చంద్రబాబు, లోకేశ్ లు దాదాపుగా నిర్ణయించినట్లు సమాచారం. నియోజకవర్గాలు ఎక్కువగా ఉన్నందున ఎక్కువ స్థానాలను గెలుచుకోవాల్సిన అవసరం ఏర్పడటంతో ఈసారి అభ్యర్థుల ఎంపికలో దిద్దుబాటు చర్యలతో పాటు సీనియర్ నేతలకుకూడా అవకాశాలు కల్పించడంపై నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలిసింది. మరి ఎన్నికల నాటికి అందే నివేదికలను బట్టి నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు.

## చెరువుల కుంటల మరమ్మత్తులకు రూ. 1కోటి 7లక్షల 85వేలు నిధులు మంజూరు:

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట రాఘవాపూర్ ఇంద్రగూడెం పల్లె కుంట, మొండి కుంటల పునరుద్దరణ కు రూ. 48 లక్షల 20 వేల నిధులు మంజూరు.మిట్టపల్లి గుండ్ల చెరువు ఫీడర్ ఛానల్ వద్ద నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.47లక్షల 20 వేలు మంజూరు.ముంద్రాయి గ్రామం లోని మెరుపు కుంట శాశ్వత మరమ్మత్తుకు రూ.12 లక్షల 45వేలు మంజూరు.సిద్దిపేట నియోజకవర్గం లో నీటి పారుదల కు సంబదించిన మూడు పనులకు రూ. 1కోటి 7లక్షల 85వేలు నిధులు మంజూరు అయినట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామ ఆమ్లెట్ గ్రామం ఇంద్రగూడెం లో పల్లె కుంట, మొండి కుంట లు పునరుద్దరణ చేయాలని ఇటీవల రైతు లు కలిసి సమస్యను తన ద్రుష్టికి తెచ్చారని ఈ సందర్బంగా కుంటల పునరుద్దరణ కు రూ. 48లక్షల 20 వేలు మంజూరు చేసినట్లు చెప్పారు.. అదేవిదంగా సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి నుండి గుండ్ల చెరువు ఫీడర్ ఛానల్ కి వెళ్లే బ్రిడ్జ్ ఇటీవల వర్షాల కు కూలింది దీనివలన పంట పొలాల కు వెళ్లే రైతు లు ఇబ్బందులు పడుతున్నామని, రాకపోకలు బంద్ అయ్యాయని రైతులు తన ద్రుష్టి కి తెచ్చారని ఈ సందర్బంగా నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని అందుకు నూతన బ్రిడ్జ్ నిర్మాణం కు రూ. 47లక్షల 20వేలు మంజూరు అయ్యాయని చెప్పారు. అదేవిదంగా నంగునూర్ మండలం ముంద్రాయి గ్రామం మెరుపు కుంట ఇటీవల వర్షాలకి కుంట దెబ్బ తిన్నది అని దీన్ని శాశ్వతంగా మరమ్మత్తు చేయాలని చేయాలని రైతు లు తన ద్రుష్టి కి తెచ్చారని చెప్పారు.ఈ సందర్బంగా ముంద్రాయి గ్రామం లోని మెరుపు కుంటని శాశ్వత మరమ్మత్తుకు రూ. 12 లక్షల 45వేలు మంజూరు చేసినట్లు చెప్పారు..ఈ సందర్బంగా పనులు త్వరితగతిన ప్రారంభం చేయాలని వేగవంతం గా పూర్తి చేయాలని కోరారు.

# దీదీ దిమ్మ తిరిగే ప్లాన్ వేసిన బీజేపీ..!

కోల్ కత్తా, మార్చి 26, (న్యూస్ పల్స్) ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అన్నింటికన్నా కీలకమైనది పశ్చిమబెంగాల్. ఇక్కడ 15 ఏళ్లుగా తృణమూల్ పాలన కొనసాగుతోంది. నాలుగోసారి ఎన్నిక కావడానికి మమత సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈసారి పాగా వేయాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. గత ఎన్నికల్లో మమత ఓడిపోతుందని ఎగ్జిట్‌పోల్స్ తెలిపాయి. కానీ మమత హ్యాట్రిక్ కొట్టారు. ఈసారి ఏడు అంశాలు ఎన్నికలను ప్రభావితం చేయబోతున్నాయి. 2021లో టీఎంసీకి 213 సీట్లు, బీజేపీకి 77 సీట్లతో రెండో స్థానం సాధించింది. అయితే ఈ ఎన్నిల్లో మమతా బెనర్జీకి ఏడు సవాళ్లు ఎదురవుతున్నాయి.ఎన్నికల సంఘం 1.5 లక్షల మంది భద్రతా సిబ్బందిని రంగంలోకి దించి గుండా రిగ్గింగ్‌ను అరికట్టుతోంది. గతంలో టీఎంసీకి అనుకూలంగా ఉన్న సీఎస్, డీజీపీ, పోలీస్ అధికారులను బదిలీ చేసి అధికారాలను పరిమితం చేసింది. ఇది టీఎసీకి పెద్ద దెబ్బగా మారుతోంది.గేటెడ్ కమ్యూనిటీల్లో బూత్‌లు ఏర్పాటు చేయడంతో ఓటర్లు బెదిరింపు భయం లేకుండా ఓటు వేయగలరు, గుండా ప్రభావం తగ్గుతుంది. ప్రతి బూత్‌లో లైవ్ టెలికాస్ట్‌తో దొంగ ఓట్లు, గొడవలను ర??ల్ టైమ్‌లో పర్యవేక్షించి రీపోలింగ్‌కు అవకాశం ఏర్పడుతోంది. ఓటింగ్ శాతం 80% పైకి ఎక్కే అవకాశం ఉంది.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్)తో 68 లక్షల పేర్లు తొలగించారు ? బంగ్లాదేశ్ వలసులు, డూప్లికెట్లు, మర్మల్ ఓటర్లు, స్థానికంగా లేని వారిని గుర్తించి రద్దు చేశారు. 2021లో టీఎంసీకి 2.80 కోట్ల ఓట్లు, బీజేపీకి 2.29 కోట్లు (తేడా 60 లక్షలు), ఈ మార్పు టీఎంసీ లీడ్‌ను 5 నుంచి 10 శాతం తగ్గించవచ్చు. ముస్లిం ప్రాంతాల్లో తొలగింపులు ఎక్కువగా టీఎంసీని దెబ్బతీసే అవకాశం ఉంది.ముస్లిం ఓటర్లు 100+ సీట్లలో కీలకం, 2021లో 90 సీట్లు టీఎంసీకి వచ్చాయి. కొత్తగా ఎంఐఎం, ఏజేయూపీ, మరో ముస్లి పార్టీ జట్టు కట్టాయి. దీంతో మమతవైపు ఉన్న ముస్లిం ఓటర్లు చీలిపోయే అవకాశం ఉంది. సర్ తొలగింపులు మరింత ప్రభావితం చేస్తాయి. టీఎంసీ 30 శాతానికిపైగా మైనారిటీ ఓట్లు కోల్పోతే 20?25 సీట్లు పోతాయి.బీజేపీ 'మిషన్ బెంగాల్'లో అర్బన్, మధ్యతరగతి బెంగాలీలు, ప్రెసిడెన్సీ ఏరియాపై ఫోకస్ పెట్టింది. సువేందు అధికారి అక్కడ పోటీతో మోదీ జనాదరణను ఉపయోగించాలని. టీఎంసీ 75 అభ్యర్థులను మార్చి టికెట్లు సర్దుబాటు చేసింది, వెల్ఫేర్ స్కీమ్‌లు (లక్ష్మీ బిమా)పై ఆధారపడుతోంది. బీజేపీ అంతర్గత కలహాలు, వర్గపోరాటాలు (19.9% సర్వే రెస్పాండెంట్లు) సవాలుగా ఉన్నాయి.

# కేరళ అసెంబ్లీ ఎన్నికలపై ఇరాన్ యుద్ధం ప్రభావం...

తిరువనంతపురం మార్చి 26, (న్యూస్ పల్స్) పశ్చిమాసియాలో గత నెల 28న మొదలైన యుద్ధం.. యావత్తు ప్రపంచాన్ని అల్లకల్లోలంగా మార్చేస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ దాడులు, ఇరాన్ ప్రతీకార చర్యలతో పశ్చిమాసియా రగలిపోతుంది. ఈ యుద్ధం కారణంగా చమురు ధరలు పైపైకి వెళ్తున్నాయి. ఇక, మన దేశంలోని ఎన్నికలపై కూడా ఈ యుద్ధ ప్రభావం పడుతోంది.

ముఖ్యంగా గల్ఫ్ దేశాల నుంచి కేరళకు వచ్చే వారి సంఖ్య తగ్గిపోనుంది. పశ్చిమ్ బెంగాల్, తమిళనాడు, కేరళ సహా ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే నెలలో పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే.దాదాపు నెల రోజులుగా ఇజ్రాయెల్- అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతోన్న యుద్ధం ప్రపంచ ఇంధన మార్కెట్లను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. అయితే, ఈ సంఘర్షణ వచ్చె నెల భారత్‌లో జరగనున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల పైనా ప్రభావం చూపనుంది. ముఖ్యంగా కేరళ అసెంబ్లీ ఎన్నికలపై దీని ఎఫెక్ట్ భారీగా పడే అవకాశం ఉంది. ఇది మొత్తం ఫలితాన్నే ఇది ప్రభావితం చేయకపోయినా... కొన్నిచోట్ల గెలుపోటములను నిర్దేశించొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమతున్నాయి. మొత్తం 140 స్థానాలున్న కేరళలో ఏప్రిల్ 9న ఒకే దశలో ఎన్నికల పోలింగ్ జరగనుంది.గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లే భారతీయుల్లో కేరళ వాసులే అధికం. కేరళ మైగ్రేషన్ సర్వే గణాంకాల ప్రకారం.. పశ్చిమాసియాలో దాదాపు 22 లక్షలు మంది కేరళీయులు ఉన్నారు. వీరంతా ఎన్నికల సమయంలో ఓటు వేయడానికి సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్ సహా గల్ఫ్ దేశాల నుంచి సొంత రాష్ట్రానికి వస్తుంటారు. కొన్ని ప్రవాసీ గ్రూపులు వీరి కోసం ఛార్టర్డ్ విమానాలు నడుపుతుంటాయి. ప్రస్తుతం కేరళ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈస్టర్, ఇతర పండగలు ఉండటంతో అక్కడ నుంచి వచ్చేవారి సంఖ్య భారీగా ఉంటుందని భావించారు.కానీ, యుద్ధం కారణంగా వారు స్వదేశానికి వచ్చేందుకు అనుకూలమైన పరిస్థితి లేకుండా పోయింది. ఇప్పటి వరకూ వేలల్లోనే కేరళకు చేరుకున్నట్టు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈసారి గల్ఫ్ దేశాల నుంచి ఓటేయడానికి వచ్చేవారి సంఖ్య సగానికిపైగా తగ్గొచ్చని అంచనా వేస్తున్నారు. యూఏఈ కేరళ ముస్లిం కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు పుథుర్ రెహమాన్ మాట్లాడుతూ.. "ఎన్నికలప్పుడు మేము యూఏఈ నుంచి 8 చార్టర్డ్ విమానాలు ఏర్పాటుచేసేవాళ్లం. కానీ ఈసారి అలాంటి పరిస్థితి లేదు" అని అన్నారు. యుద్ధంతో విమాన ప్రయాణాలను తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వేలాదిగా విమానాలు రద్దుకావడం, దుబాయ్, అబుధాబి, దోహా వంటి చోట్ల తాత్కాలికంగా విమానాశ్రయాలను మూసివేశాయి.దీని ప్రభావం నార్త్ కేరళలోని మలప్పురం, కొజికోడ్, కాసరగడ్, పాలక్కాడ్, త్రిశూర్ జిల్లాల్లోని అసెంబ్లీ స్థానాల్లో ఉండనుంది. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమిలో కీలక పార్టీ అయిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్.. గల్ఫ్ దేశాల నుంచి ఓటర్లతో ఎక్కువ లబ్ధి పొందుతుంటుంది. దీనిపై ఐయూఎంఎల్ ప్రధాన కార్యదర్శి సయ్యిది మునావర్ అలీ సాహిబ్ థంగల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కోసం చాలా మంది వచ్చే అవకాశం తక్కువగా ఉందని, అయినా వారిని రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు.

పరిస్థితిలో మార్పు రాకుంటే పోలింగ్ శాతం తగ్గుతుందని అన్నారు.యూఏఈలోనే కేరళ ఓటర్లు అత్యధికంగా ఉన్నారు. యుద్ధం ఆగిపోయి సాధారణ పరిస్థితి నెలకున్నా విమాన ఛార్జీలు కూడా భారీగా పెరుగుతాయని కేఎంసీసీ యూఏఈ నేషనల్ కమిటీ జనరల్ సెక్రటెరీ అన్వర్ నాహా అన్నారు. ఇదిలా ఉండగా, మొత్తం పోలింగ్ శాతంపై ప్రవాసీ ఓటర్ల ప్రభావం స్వల్పంగానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. నార్త్ కేరళలోని నియోజకవర్గాల్లోనే ప్రవాసీ ఓటర్ల అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ఇవన్నీ భారీ మెజార్టీతో గెలిచే స్థానాలేనని, దీని ప్రభావం పరిమితమేనని అంటున్నారు

# సెక్స్‌డ్ సెమెన్ టెక్నాలజీ.. 90 శాతం ఆడ దూడలు పుట్టే ఛాన్స్

తిరువనంతపురం మార్చి 26 సెక్స్‌డ్ సెమెన్ టెక్నాలజీ సాయంతో దేశీయ జాతులకు చెందిన ఎద్దులతో సహా అధిక జన్యు యోగ్యత కలిగిన వాటి నుంచి వీర్యం సేకరించి, కేవలం ఆడ దూడలను మాత్రమే ఉత్పత్తి చేసేలా టెక్నాలజీతో అభివృద్ధి చేస్తున్నారు. ఈ విధానం మన తెలుగు రాష్ట్రాల్లోనూ అమల్లో ఉంది. ఇందుకోసం ప్రభుత్వం పలు రాయితీలను కూడా అందజేస్తోంది. ఈ విధానంతో 10 శాతం పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ చేయాలని ఏపీ లక్ష్యంగా పెట్టుకుంది.90% వరకు కచ్చితత్వంతో కేవలం ఆడ దూడలను మాత్రమే ఉత్పత్తి చేసే లింగ నిర్ధారణ చేసిన వీర్యం విధానం భారత్ తీసుకొచ్చింది. ఈ వీర్యంతో పాల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, మగ దూడల జనాభాను కూడా పరిమితం చేసే అవకాశం ఉంది. భారత్‌లో తొలిసారిగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద స్థాపించిన కేంద్రాలు.. దేశీయ పశు జాతుల లింగ నిర్ధారణ చేసిన వీర్యాన్ని విజయవంతంగా ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ కేంద్రాలను గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్‌లలో ఉన్న ఐదు ప్రభుత్వ వీర్య కేంద్రాలలో ఏర్పాటు చేశారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ' సెక్స్‌డ్ సెమెన్ టెక్నాలజీ ' ప్రస్తుతం అందుబాటులో ఉంది. దీని ద్వారా 90% పైగా ఆడ దూడలు పుట్టే అవకాశం ఉంటుంది. ఇందుకోసం ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు పలు రాయితీలు అందిస్తున్నాయి. ఈ పద్ధతి ద్వారా రాష్ట్రంలో 10 శాతం పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ చేయాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ద్వారా ఈ పథకం అమలు చేస్తోంది.

'స్వర్ణాంధ్ర 2047' విజన్‌లో భాగంగా ఈ సాంకేతికతను భారీగా ప్రోత్సహిస్తోంది. ఈ పథకం కింద రైతులకు 70% వరకు రాయితీ లభిస్తుంది. ప్రైవేట్ మార్కెట్‌లో ఒక డోస్ సుమారు రూ. 500 - రూ. 1,300 ఉండగా.. ప్రభుత్వ రాయితీతో రైతులకు కేవలం రూ. 150 కే అందుబాటులో ఉంది.రైతులు తమ పశువులను 'భారత్ పశుధన్' యాప్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఈ సౌకర్యాన్ని పొందవచ్చు. 2026 నాటికి రాష్ట్రంలోని 10% పాడి పశువులకు ఈ పద్ధతిలో కృత్రిమ గర్భధారణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.తెలంగాణలోనూ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద ఈ సాంకేతికత అందుబాటులో ఉంది. తెలంగాణలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 50%- 70% వరకు రాయితీపై సెక్స్‌డ్ సెమెన్ డోసులను అందిస్తున్నారు. కరీంనగర్, కాసంపల్లి వంటి సెమెన్ స్టేషన్లను ఈ సాంకేతికతకు అనుగుణంగా ఆధునీకరించారు. ఈ సెమెన్ వాడటం వల్ల 90% ఆడ దూడలే పుడతాయని పశుసంవర్ధక శాఖ ధ్రువీకరించింది.పాడి రైతులకు ఉపయోగపడే పాడి పశువుల (ఆడ దూడల) సంఖ్య పెరుగుతుంది. అనవసరమైన మగ దూడల పోషణ భారం తగ్గుతుంది. అధిక దిగుబడినిచ్చే మేలుజాతి ఆవు/ గేదె దూడలను త్వరగా పెంపొందించవచ్చు.

గతంలో విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవారు. ఒక్కో డోస్ రూ. 1,500 పైనే ఉండేది. ఇప్పుడు మన దేశంలోనే తయారు చేస్తుండటం వల్ల ధరలు భారీగా తగ్గాయి.మీ పశువుకు సెక్స్‌డ్ సెమెన్ వేయాలని అనుకుంటే గ్రామంలోని పశువైద్యుడిని లేదా గోపాలమిత్రను సంప్రదించాలి.

దీనికోసం పశువుకు సంబంధించిన ఆధార్ వివరాలు అవసరమవుతాయి.

# నదిలోకి దూసుకెళ్లిన బస్సు.. 10 మంది మృతి

ఢాకా బంగ్లాదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దౌలత్‌దియా ఘాట్ సమీపంలో 35 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి పద్మా నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది మృతి చెందగా, 11 మంది ప్రాణాలతో బయటపడ్డారు. బస్సును ఫెర్రీపైకి ఎక్కించే సమయంలో నియంత్రణ కోల్పోవడంతో ఇది సుమారు 35 అడుగుల లోతున్న నదిలోకి దూసుకెళ్లింది. అనంతరం భారీ క్రేన్ సాయంతో బస్సును బయటకు తీశారు. గల్లంతైన వారి కోసం డైవర్లు, గజ ఈతగాళ్లు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

# అనారోగ్యంతో యువతి ఆత్మహత్య



మేడ్చల్ నాచారం పీఎస్ పరిధిలో లో వైష్ణవి (17 ) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుందని సమాచారం. అనారోగ్య సమస్యలే ఆత్మహత్య కారణం కావచ్చని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నాచారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో గుండెలు పగిలే విషాదం.. తెల్లారేలోగానే పదిమంది సజీవ దహనం

ఒంగోలు మార్చి 26, అది మాటలకు అందని విషాదం. గుండెలు పగిలే దుఃఖం. ఇంకా తెల్లవారకముందే.. చాలామంది నిద్రలోనే దుర్మరణం చెందారు. మంటల తాకిడికి సజీవ దహనమయ్యారు. ఏపీలో జరిగిన ఈ దారుణం కన్నీరు పెట్టిస్తోంది. సరిగ్గా కొద్ది నెలల క్రితం కర్నూలు జిల్లాలో ఓ ప్రైవేట్ బస్సు కాలిపోయిన సంఘటనను మర్చిపోకముందే.. ఈ దారుణం చోటు చేసుకోవడం గమనార్హం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా మార్కాపురంలో పట్టణంలోని రాయవరం సమీపంలో పలకల క్వారీ వద్ద ఘోరం జరిగింది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టిప్పర్ ను ఢీకొట్టింది. దీంతో ఒకసారిగా మంటలు ఏర్పడ్డాయి. దీంతో ఆ బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో పదిమంది ప్రయాణికులు చూస్తుండగానే సజీవ దహనం అయిపోయారు.ఈ బస్సు జగిత్యాల నుంచి కనిగిరి వెళుతున్నది. విపరీతమైన వేగంతో వెళుతున్న నేపథ్యంలో ఈ దారుణం చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఘటన జరిగిన తర్వాత స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సహాయక చర్యలను ముమ్మరం చేసినప్పటికీ ప్రాణనష్టాన్ని నివారించలేకపోయారు. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికంగా ఉన్న ఒక ఆసుపత్రికి తరలించారు. అయితే చాలామందికి గాయాలు అయిన నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.ప్రైవేట్ ట్రావెల్ బస్సు విపరీతమైన వేగంతో ఉన్నట్టు తెలుస్తోంది. అదే వేగంతో పలకల క్వారీల వద్ద మలుపులు తిరుగుతుండగా ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. టిప్పర్ కూడా అధికమైన వేగంతో ఉండడంతో ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 20 మందికి పైగా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.బస్సు కాలిపోతున్న నేపథ్యంలో వెనుక భాగంలో ఉన్నవారు ముందుకు రాలేక కన్నుమూసినట్టు సమాచారం. బస్సు ముందు భాగంలో ప్రయాణిస్తున్న పదిమంది ప్రయాణికులు మాత్రమే తమ ప్రాణాలను కాపాడుకున్నారు. చనిపోయిన వారిలో ఎక్కువగా కనిగిరి ప్రాంతానికి చెందిన వారు ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఘటన స్థలాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు.

# మార్కాపురం సంఘటన కలచివేసింది

అమరావతి మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో రోడ్డుప్రమాదం పై ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరికొద్ది సేపటికి స్వస్థలాలకు చేరుకోవాల్సిన ప్రయాణీకులు సజీవ దహనం కావడం మాటలకు అందని విషాదం క్షత గాత్రులకు సహకారం అందించాలని ప్రకాశం జిల్లా బిజెపి నేత లకు ఆదేశించాం. ట్రావెల్ బస్సులో ప్రయాణీకులు సజీవ దహనం అయిన ఈ సంఘటన కలచివేసింది మృతుల లో మహిళలు చిన్నారులు ఉన్నారు వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి క్షత గాత్రులకుమెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

# ప్రమాద స్థలిలో ఎమ్మెల్యే కందుల పర్యవేక్షణ



మార్కాపురంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం గురించి తెలిసిన వెంటనే, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. అనంతరం మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. సీఎం చంద్రబాబు గారి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, బాధితులకు సహాయం అందిస్తున్నారు

# గణపవరంలో పోలీసుల కార్డన్ సెర్చ్ మారణాయుధాలు, 70 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో పోలీసులు తెల్లవారుజామున భారీ స్థాయిలో 'కార్డన్ సెర్చ్' తనిఖీలు నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ విస్తృత తనిఖీలు చేపట్టారు.అడిషనల్ ఎస్పీ నిరంజన్, డీఎస్పీ హనుమంతురావు ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ ఆపరేషన్‌లో 30 మంది ఉన్నతాధికారులు, దాదాపు 200 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి వీధిని, అనుమానిత ఇళ్లను జల్లెడ పట్టారు.ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని వాహనాలతో పాటు భారీగా మారణాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 70 ద్విచక్ర వాహనాలు,23 గొడ్డళ్లు, 11 గడ్డపారలు,ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వ్యసనాలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# భారీగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో.. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ ఇంధన రిటైలర్ 'నయారా ఎనర్జీ' షాకింగ్ నిర్ణయం తీసుకుంది. లీటర్ పెట్రోల్పై రూ. 5, డీజిల్పై రూ. 3 పెంచుతూ ధరలను సవరించింది. ముడిచమురు దిగుమతి వ్యయం పెరగడమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ పెంపు తక్షణమే అమలులోకి వచ్చింది.

# రైలు ఎక్కే ప్రయత్నంలో ప్రమాదం.. విద్యార్థికి తీవ్ర గాయాలు



రైల్వే కోడూరు ఓబులవారిపల్లి రైల్వే స్టేషన్‌లో బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. నంద్యాల ప్యాసింజర్ రైలును ఎక్కే ప్రయత్నంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి రెడ్డయ్య ప్రమాదవశాత్తు రైలు కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు.ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి రైలు కిందపడ్డ అతడిని సురక్షితంగా బయటికి తీశారు. అయితే అప్పటికే అతని కుడి కాలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమాచారం.గాయపడిన విద్యార్థిని హుటాహుటిన రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది.

# బి.ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



ఏలూరు నగరంలోని సి ఆర్ రెడ్డి ఫార్మసీ కళాశాలలో బి ఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్న చిలుకూరి సువర్షినీ హాస్టల్ భవనం పై నుండి దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గమనించిన తోటి విద్యార్థులు హాస్టల్ వార్డెన్ ఆమెను ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగని వైద్యం కోసం విజయవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు పోలీసులు విచారణ చేపట్టారు

# ప్రాణం తీస్తున్న వేగం

హైదరాబాద్, మార్చి 26, విశాలమైన రోడ్డు.. ఏమాత్రం గతుకులు ఉండవు. వేగంగా దూసుకుపోవచ్చు. ధ్వని వేగంతో సమానంగా వాహనాన్ని నడపవచ్చు. అందువల్లే చాలామంది బాహ్య వలయ రహదారి మీద ప్రయాణించడాన్ని ఆనందిస్తుంటారు. ఔటర్ కేవలం రోడ్డు మాదిరిగానే కాకుండా.. చుట్టూ వృక్షాలు.. పూల మొక్కలతో కనువిందు చేస్తూ ఉంటుంది. అందువల్లే ఆ ప్రకృతిని చూస్తూ చాలామంది వేగంతో వెళ్తూ ఉంటారు.ఔటర్ రింగ్ రోడ్డు మీద స్పీడోమీటర్లు ఉన్నప్పటికీ చాలామంది వేగాన్ని ఆస్వాదిస్తూ ముందుకు వెళ్తుంటారు. అందువల్ల ట్రాఫిక్ చలాన్లకు గురవుతూ ఉంటారు. ఆ మధ్య మహేష్ బాబు ప్రయాణిస్తున్న కారు మితిమీరిన వేగంతో వెళ్లడంతో.. చలాన్ నమోదయింది. దీనిని బట్టి ఔటర్ రింగ్ రోడ్డు మీద సెలబ్రిటీలు.. ప్రజా ప్రతినిధులు ఏ స్థాయిలో ప్రయాణం సాగిస్తుంటారో అర్థం చేసుకోవచ్చు.ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్సీ అజహారుద్దీన్ కుమారుడు తన విలాసవంతమైన బైక్ మీద అవుటర్ రింగ్ రోడ్డు మీద ప్రయాణించాడు. మితిమీరిన వేగంతో ప్రయాణించడంతో ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదంలో అతడు దుర్మరణం చెందాడు. అప్పట్లో సినీ హీరో రాజశేఖర్ కారు కూడా ప్రమాదానికి గురైంది. దాని కారణం కూడా మితిమీరిన వేగమని తెలుస్తోంది. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఎమ్మెల్యేగా ఉన్న ఆమె ప్రయాణిస్తున్న కారు మితిమీరిన వేగంతో వెళ్లడంతో.. ప్రమాదం జరిగింది. అప్రమాదంలో లాస్య నందిత చనిపోయింది.ఇప్పుడు దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తెలు ఔటర్ రింగ్ రోడ్డు మీద ప్రయాణిస్తుండగా.. వారి వాహనం ప్రమాదానికి గురైంది. ఆగి ఉన్న డీసీఎంను ఢీకొట్టడంతో వారి ప్రయాణిస్తున్న కారు ధ్వంసం అయింది. మాగంటి గోపీనాథ్ ఇద్దరు కుమార్తెల్లో పెద్ద కుమార్తె అక్షర తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం ఆమె అత్యంత విషమ పరిస్థితిని ఎదుర్కొంటున్నది. గచ్చిబౌలి లోని ఏఐజి ఆసుపత్రిలో ఆమెకు చికిత్స అందిస్తున్నారు.. ఔటర్ రింగ్ రోడ్డు మీద ప్రజాప్రతినిధులు ఇలా వరుసగా గాయపడడం లేదా మృతి చెందడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్న తీరుగ్భ్రాంతి కలిగిస్తోంది.

# ఏప్రిల్ 1 నుంచి మూత పడనున్నచికెన్ షాపులు

హైదరాబాద్, మార్చి 26,ఇది మాంసం ప్రియులకు బ్యాడ్‌న్యూస్. ఎందుకంటే వచ్చే నెల 1 నుంచి రాష్ట్రంలో చికెన్ షాపులు మూతపడనున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు ఇచ్చే కమిషన్, మార్జిన్ భారీగా తగ్గించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్.. ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఏప్రిల్ 1 నుంచి తెలంగాణ వ్యాప్తంగా చికెన్ షాప్‌లు మూతపడనున్నాయి. దీనిపై పౌల్ట్రీ కంపెనీలు ఇప్పుడు ఏ విధంగా స్పందిస్తాయి అనేది తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.ప్రస్తుతం రాష్ట్రంలో చికెన్ ధరలు మండిపోతున్నాయి. కిలో చికెన్ ఏకంగా రూ.320 నుంచి రూ.370 వరకు విక్రయిస్తున్నారు. వేసవి కాలంలో కోళ్లు చనిపోవడం, ఇతర కారణాలతో చికెన్ ధరలు భారీగా పెరిగాయి. అదే సమయంలో కోడి గుడ్ల ధరలు మాత్రం భారీగా పడిపోయాయి. కొన్ని రోజుల క్రితం ఒక్క కోడి గుడ్డు రూ.8 వరకు అమ్మగా.. ఇప్పుడు వాటి ధరలు రూ.5కు దిగి వచ్చాయి. కానీ కోడి మాంసం ధరలు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయి. అయినా ఆదివారం వచ్చిందంటే చాలు.. ప్రతీ ఇంట్లో మాంసం తప్పకుండా ఉండాల్సిందే. అయితే మటన్ ధరలు ఏకంగా రూ.1000 ఉండటంతో.. సామాన్యులు చికెన్‌తో అడ్జస్ట్ అవుతున్నారు. కానీ ఇప్పుడు చికెన్ ధరలు కూడా పెరిగిపోవడంతో ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ తాజాగా మరో పిడుగు లాంటి నిర్ణయం తీసుకుంది. చికెన్ దుకాణాలకు ఇచ్చే మార్జిన్, కమిషన్‌ను పౌల్ట్రీ కంపెనీలు భారీగా తగ్గించడంతో వారు గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే పౌల్ట్రీ కంపెనీల నిర్ణయంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్‌లను మూసివేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 1వ తేదీ నుంచి తెలంగాణలో చికెన్ షాపులను బంద్ చేయాలని నిర్ణయించారు.ఏప్రిల్ 1 నుంచి చికెన్ దుకాణాలు బంద్ చేయడానికి సంబంధించి ఇప్పటికే హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పౌల్ట్రీ కంపెనీలు ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాల కారణంగా చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మార్జిన్, కమిషన్ పెంచే వరకు తాము చేస్తున్న పోరాటాన్ని ఆపేది లేదని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చికెన్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ.. అమ్మకం దారులకు వచ్చే లాభాలు మాత్రం భారీగా తగ్గిపోయాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. వేసవి కాలం, ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు.. ఆ భారం అంతా తమపైనే పడుతోందని చికెన్ షాప్ యజమానులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పౌల్ట్రీ కంపెనీలు వెంటనే స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని కోరుతున్నారు. లేకపోతే తాము చేస్తున్న నిరసనను కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు తీవ్రంగా హెచ్చరించారు

# సౌత్ రాష్ట్రాల మధ్య సమన్వయం సాధ్యమేనా

హైదరాబాద్, మార్చి 26, నియోజకవర్గాల పునర్విభజన , సీట్ల పెంపు అంశం ఇప్పుడు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో పెను సంచలనానికి కేంద్ర బిందువుగా మారింది. జనాభా ప్రాతిపదికన సీట్ల సంఖ్యను పెంచితే, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా వినిపిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని పిలుపునివ్వడం ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. అయితే, ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఇంకా అధికారికంగా ఎటువంటి స్పష్టమైన పాలసీని ప్రకటించలేదు.కాంగ్రెస్ పార్టీకి ఇది కత్తి మీద సాము లాంటి వ్యవహారం. ఒకవేళ దక్షిణాదికి అన్యాయం జరుగుతోంది అని కాంగ్రెస్ గట్టిగా ఉద్యమిస్తే, అది ఉత్తరాది రాష్ట్రాల్లోని ఓటర్లను కించపరిచినట్లు అవుతుందనే భయం జాతీయ నాయకత్వంలో ఉంది. ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో జనాభా ఎక్కువగా ఉన్నందున అక్కడ సీట్లు భారీగా పెరుగుతాయి. ఆ రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలని చూస్తున్న కాంగ్రెస్‌కు, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కొంత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. జాతీయ పార్టీగా దేశమంతటా ఒకే విధానాన్ని అనుసరించాల్సి ఉండటంతో, అధిష్టానం ఆచితూచి వ్యవహరిస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధోరణి చూస్తుంటే, ఆయన జాతీయ రాజకీయాల కంటే తెలంగాణ, దక్షిణాది ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నట్లు కనిపిస్తోంది. జాతీయ నాయకత్వం ఆలోచనలతో సంబంధం లేకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల సెంటిమెంటును పట్టుకోవడంలో ఆయన సిద్ధహస్తుడు. దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో నష్టం జరిగితే, అది నిధుల కేటాయింపు, రాజకీయ ప్రాతినిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే, పార్టీ లైన్ కంటే ప్రాంతీయ ప్రయోజనాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ. 50 శాతం సీట్లు పెంచాలనే ప్రతిపాదన అన్ని రాష్ట్రాలకూ వర్తిస్తుంది కాబట్టి, దీన్ని కేవలం ఒక ప్రాంతానికి అన్యాయంగా చూడలేమని కొందరు నిపుణులు వాదిస్తున్నారు. అయితే, దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, జనాభా పెంచుకున్న రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు ఇవ్వడం అనేది మంచి పని చేసిన వారికి శిక్ష వేయడమే అనే వాదనలోనూ పస ఉంది. ఈ క్లిష్టమైన సమస్యను నిపుణులు, మేధావులు లోతుగా విశ్లేషించాల్సిన అవసరం కనిపిస్తోంది.దేశవ్యాప్త ప్రభావం చూపే ఇటువంటి సున్నితమైన అంశాలపై ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి బహిరంగంగా ఉద్యమానికి పిలుపునివ్వడం సామాన్యమైన విషయం కాదు. ఇది భవిష్యత్తులో కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై, అలాగే కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలపై ప్రభావం చూపవచ్చు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ బలంగా ఉన్న తరుణంలో, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీజేపీ తనకు అనుకూలంగా మలుచుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్ ఉత్తరాదిని వ్యతిరేకిస్తోంది అనే ముద్ర పడకుండా కాంగ్రెస్ అధిష్టానం ఎలా మేనేజ్ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. డీలిమిటేషన్ అంశం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలను లేదా భిన్నమైన ఆలోచనా ధోరణులను బయటపెట్టింది. రేవంత్ రెడ్డి తనదైన శైలిలో దక్షిణాది సెంటిమెంటును రగిలిస్తుంటే, జాతీయ నాయకత్వం మాత్రం ఆచితూచి అడుగులు వేస్తోంది.

# ఇవాళే కవిత పార్టీ ప్రకటన



హైదరాబాద్, మార్చి 26, కల్వకుంట్ల కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. శ్రీరామనవమి సందర్భంగా పార్టీకి సంబంధించి ఆమె ప్రకటన చేయనున్నారని సంబంధిత వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ పేరును ఇప్పటికే తెలంగాణ ప్రజా జాగృతి అని ప్రకటించగా.. ఆ రోజునే జెండా, అజెండా విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే పార్టీ నమోదు కోసం.. ఈసీకి దరఖాస్తు చేసుకున్న కవిత.. త్వరలోనే దాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చేందుకు ముమ్మరంగా చర్యలు చేపడుతున్నారు.తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త పార్టీ అవతరించనుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చిన కల్వకుంట్ల కవిత .. తెలంగాణ జాగృతి పేరుతో కొన్ని నెలలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొత్త పార్టీని పెట్టనున్నట్లు ఇప్పటికే స్వయంగా ప్రకటించిన కల్వకుంట్ల కవిత.. దానికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రకటించారు. అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ కేసులో క్లీన్‌చిట్ వచ్చిన తర్వాత కూడా పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘానికి.. తమ తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ నమోదు కోసం అప్లై చేసుకున్న కవిత.. ఈ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే త్వరలోనే పార్టీ ప్రకటన ఉంటుందని కవిత, ఆమె సన్నిహిత వర్గాలు చెబుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీరామనవమి రోజున కల్వకుంట్ల కవిత కొత్త పార్టీని ప్రకటించనున్నట్లు తాజాగా సమాచారం అందుతోంది. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటలకు కల్వకుంట్ల కవిత.. తన కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించనున్నారని సంబంధిత వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. తన పార్టీకి తెలంగాణ ప్రజా జాగృతి అనే పేరును కవిత ఖరారు చేశారు. త్వరలోనే పార్టీ నమోదు ప్రక్రియ పూర్తి కానుండటంతో అధికారికంగా ప్రకటించాలని కవిత నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.మరోవైపు.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ఇప్పటికే ఓ ఇంటర్వ్యూలో కవిత తన మనసులోని మాటను వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే తన మెట్టినిల్లు అయిన సిద్దిపేట నుంచే తన పార్టీ జెండా, గుర్తు, విధివిధానాలను కవిత వెల్లడించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.గాంధీజీ సర్వోదయ సిద్ధాంతం ప్రకారం.. సామాజిక తెలంగాణ సాధించడమే లక్ష్యంగా తమ పార్టీ పని చేయనున్నట్లు కవిత ఇప్పటికే ప్రకటించారు. ఇక తెలంగాణ యువతకు, ఉద్యమకారులకు తాను పెట్టబోయే పార్టీలో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కూడా కవిత వెల్లడించారు. అదే సమయంలో పార్టీని పెట్టే రోజునే.. కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# హైదరాబాద్ లో కల్తీల మయం

హైదరాబాద్ ప్రజలు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ మాఫియా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. బుధవారం నగరం అంతటా నిర్వహించిన వరుస దాడుల్లో కుళ్లిన కోడిగుడ్లు, నిషేధిత రసాయనాలు వాడుతున్న బేకరీ కేంద్రాలు, అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ యూనిట్లను సీజ్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మందిని అరెస్టు చేసి, భారీ మొత్తంలో కల్తీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

కల్తీ మాఫియా ఆగడాలు- అసలేం జరిగింది?

హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో ప్రాణాంతక రసాయనాలను ఉపయోగిస్తూ ఆహార పదార్థాలను తయారు చేస్తున్న కేంద్రాలపై సిటీ టాస్క్ ఫోర్స్, ఫుడ్ అడల్టరేషన్ విభాగం అధికారులు మెరుపుదాడులు చేశారు. ఈ దాడుల్లో ప్రదానంగా చిన్న పిల్లలు ఇష్టంగా తినే బిస్కెట్లు, కేకులు మొదలు కొని ప్రతి వంటింట్లో వాడే అల్లం వెల్లుల్లి పేస్ట్ వరకు అన్నీ కల్తీ అవుతున్నట్టు అధికారులు గుర్తించారు. కాటేదాన్, రాజేంద్రనగర్, బేగంబజార్, అత్తాపూర్ వంటి ప్రాంతాల్లో సాగుతున్న ఈ అక్రమ దందాను అరికట్టేందుకు పోలీసులు ఏక కాలంలో దాడులు చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో లక్షల రూపాయల విలువలైన నిల్వలు, యంత్రాలు సీజ్ చేశారు.

కుళ్లిన కోడిగుడ్లుతో బేకరీ పదార్థాల తయారీ!

కాటేదాన్ పరిధిలోని ఇంద్ర సొసైటీలో ఉన్న మధురై మీనాక్షి ఫుడ్ కంపెనీలో జరుగుతున్న తయారీ విధానం అధికారులను విస్మయానికి గురి చేసింది. ఇక్కడ చిన్న పిల్లలు తినే డోనట్సన్, కేకులు, బిస్కెట్ల తయారీలో పచ్చిగా కుళ్లిపోయిన కోడిగుడ్లను వాడుతున్నట్టు గుర్తించారు. ఈ కేంద్రంలో సూపర్‌వైజర్ అఫ్రిదీ అన్సారీ, మేనేజ్ యాసిన్, ఖత్రేషన్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి ఈ కల్తీ వ్యాపారాన్ని నడుపుతున్నారు. వీరి వద్ద నుంచి కుళ్లిన కోడిగుడ్లు, పాడైపోయిన డోన్స్, కేకులు, డాల్డా, మిల్క్ పౌడర్, సోడియం బెంజోయెట్ , సోర్బిక్ యాసిడ్, పొటాషియం, సోర్బేట్, అమ్మోనియా సల్ఫేట్ వంటి ప్రమాదకర రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ రసాయనాలు మోతాదుకు మించి వాడటం వల్ల ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా పిల్లల నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని అధికారులు చెబుతున్నారు.

యాసిడ్లతో అల్లం వెల్లుల్లి పేస్ట్ కల్తీ

నిత్యం ఇంట్లో వాడే అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను కూడా ఓ బ్యాచ్ విషతుల్యం చేస్తున్నారు. రాజేంద్రనగర్, ఎంఎం పహాడీ ప్రాంతాల్లో డెక్కన్ ట్రేడర్స్ పేరుతో రెండు గోడౌన్లను నడుపుతున్న సోహెల్ చానియా, రహీమ్ చరానియా, అమిత్ చరానియాను పోలీసులు అరెస్టు చేశారు. వీరు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందాలనే ఉద్దేశంతో శాంటానిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్, సింథటిక్ ఫుడ్ కలర్లను వాడుతున్నారు. అల్లం, వెల్లుల్లి కంటే ఎక్కువగా వెల్లుల్లి పొట్టును కలిపి ఈగలు ముసురుతున్న అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో పేస్ట్ తయారు చేస్తున్నారు. సుమారు 70 క్వింటాళ్ల కల్తీ పేస్ట్‌ను, యాసిడ్ టిన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ పేస్ట్‌ను నగరంలోని హోల్‌సేల్ దుకాణాలకు, క్యాటరింగ్ సర్వీస్‌లకు సరఫరా చేస్తున్నట్టు దర్యాప్తులో తేలింది.

బ్రాండెడ్ పేరుతో నాసిరకం కొబ్బరి పొడి

బేగం బజార్‌లో చేతక్ అనే ప్రముఖ బ్రాండ్ పేరుతో నాసిరకం కొబ్బరి పొడిని విక్రయిస్తున్న నకుల్ మరోటియా అనే వ్యక్తిని గోషామహల్ పోలీసులు అరెస్టు చేశారు. అతను కర్నాటక నుంచి అత్యంత తక్కువ ధరకు లభించే నాణ్యత లేని కొబ్బరి పొడిని తెచ్చి, బ్రాండెడ్ కవర్లో ప్యాకింగ్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నాడు. సుమారు 21 లక్షల విలువై 8,300కిలోల కొబ్బరి పొడిని పోలీసులు సీజ్ చేశారు.

నకిలీ ఐస్‌క్రీమ్ పార్లర్ల ఆగడాలు

అత్తాపూర్‌లో జైబోలేనాథ్ అనే పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండానే ఐస్‌క్రీమ్ పార్లర్‌ను నిర్వహిస్తున్న కేంద్రంపై కూడా అధికారులు దాడులు చేశారు.

అసలైన కంపెనీ పేరును వాడకుంటూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బీసే రంగులు, తక్కువ నాణ్యత గల క్రీములో ఐస్‌క్రీమ్ తయారు చేస్తున్నారు. అసలైన కంపెనీ యాజమాన్యం ఫిర్యాదు చేయడంతో ఇద్దర్ని అరెస్టు చేశారు.

# ద్రంకెన్ డ్రైవ్‌లో రాజ్ తరుణ్ మాజీ ప్రియురాలు..

## మద్యం మత్తులో నడిరోడ్డుపై హల్‌చల్!



సంగారెడ్డి జిల్లాలో డ్రంకెన్ డ్రైవ్ ఘటన కలకలం సృష్టించింది. టాలీవుడ్ హీరో రాజ్ తరుణ్ మాజీ ప్రియురాలు లావణ్య మద్యం మత్తులో కారు నడుపుతూ ఓ ప్రమాదానికి కారణమయ్యారు. అనంతరం స్థానికులతో వాగ్వాదానికి దిగడంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన మల్లేపల్లి గ్రామ పరిసరాల్లో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. లావణ్య మద్యం సేవించి కారు నడుపుతూ వెళ్తుండగా మల్లేపల్లి వద్ద ఓ బైక్‌ను ఢీకొట్టారు. ప్రమాదం జరిగినప్పటికీ ఆమె కారు ఆపకుండా అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోవడానికి ప్రయత్నించారు. అయితే, ప్రమాదాన్ని గమనించిన స్థానిక గ్రామస్తులు వెంటనే స్పందించి, ఆమె కారును వెంబడించి అడ్డుకున్నారు. ఈ క్రమంలో లావణ్యకు, గ్రామస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఆమెతో పాటు కారులో మరో వ్యక్తి కూడా ఉన్నట్లు సమాచారం. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని లావణ్యకు బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా, ఆమె పరిమితికి మించి మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. దీంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని, కారును సీజ్ చేశారు. అనంతరం కొండాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# 13కు చేరిన మృతుల సంఖ్య

మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన భీకర రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 13కు పెరిగింది. తీవ్రంగా గాయపడిన పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. సహాయక చర్యలను పర్య వేక్షించేందుకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు ఈ ఘటనపై తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌గ్భ్రాంతి

అమరావతి మార్కాపురం ప్రమాద ఘటన పై మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌గ్భ్రాంతి ప్రకటించారు. ప్రమాద ఘటన పై అధికారులు, స్థానిక ఎమ్మెల్యేతో మంత్రి మాట్లాడారు. ప్రమాద వివరాలను మంత్రి గొట్టిపాటికి అధికారులు వివరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. బస్సులో ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేసారు. ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.

## ప్రైవేటు బంకుల్లో ధరల పెంపు.. వినియోగదారుల ఆందోళన

నల్గోండ ఉమ్మడి జిల్లా పరిధిలోని నయరా, జియో పెట్రోల్ బంక్ లలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. పెట్రోల్ లీటర్ కి 5, డీజిల్ లీటరుకి 3 రూపాయల చొప్పున పెంచారు. దాంతో వినియోగదారులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వ బంకులో పెరగని ధర.. ప్రైవేట్ బంకులో పెరగటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

## ఏ బంకు చూసినా కిటకిట

హైదరాబాద్ నగరంలో పెట్రోల్ బంకులలో చాంతాడంత బారులు కనిపిస్తున్ననాయి. కొన్నిచోట్ల నో స్టాక్ బోర్డులు పెట్టారు. గురువారం ఉదయం నుంచే ప్రధాన పెట్రోల్ బంకుల్లో వాహనదారులు కిక్కిరిసిపోయారు. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో చమురు దిగుమతులపై వదంతులు షికార్లు చేస్తుండటంతో వాహనదారులు ట్యాంక్ ఫుల్ చేయించుకున్నారు. బాటిళ్లు, క్యాన్లలో అదనంగా నిల్వ చేసుకునేందుకు ఎగబడ్డారున్న

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి హైకోర్టు లో పాలాభిషేకం



తెలంగాణ హైకోర్టు: తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ రేవంత్ రెడ్డి చిత్రపటానికి గురువారం మధ్యాహ్నం తెలంగాణ హైకోర్టు వద్ద పాలాభిషేకం చేసిన హైకోర్టు న్యాయవాదులు డాక్టర్ కోటూరి మానవతారాయ్, సుంకర వంశీకృష్ణ,ఎస్ఎస్ రావ్,టివి రమేష్,పంబాల వేణు,రాజు,శివ తదితరులు.ఈసందర్భంగా హైకోర్టు న్యాయవాది కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయవాదుల రక్షణ కోసం చట్టం చేయటం అభినందనీయమని పేర్కొన్నారు.న్యాయవాదులకు మేలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర న్యాయవాదులంతా అండగా నిలవాలన్నారు.

## లిటిల్ విల్లే ప్రీ స్కూల్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..
## సీతారాముల వేషధారణలో అలరించిన చిన్నారులు..



**.కూకట్పల్లి (ప్రజాబలం ) మార్చ్ 26:**కూకట్‌పల్లి ఈనాడు కాలనీలోని లిటిల్ విల్లే ప్రీ స్కూల్ లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల చిన్నారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. పాఠశాల విద్యార్థులు శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు మరియు హనుమంతుని వేషధారణలో వచ్చి అందరినీ ముగ్ధులను చేశారు. చిన్నారుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులు రామాయణంలోని ఘట్టాలను ప్రదర్శించడంతో పాటు, భక్తి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేసి సందడి చేశారు.వేడుకల అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులకు తల్లిదండ్రులకు శ్రీరామనవమి ప్రత్యేక పానకం, వడపప్పు ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ పండుగలు మన జీవనశైలిలో భాగమని, చిన్నతనం నుంచే పిల్లలకు మన పురాణాల గురించి, రాముని ఆదర్శాల గురించి తెలియజేయడమే ఈ వేడుక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్రీడా స్ఫూర్తి చాటి చెప్పడానికే శాసనసభ్యుల క్రీడా పోటీలు
## మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మీట్ 2026



రాష్ట్రంలో విద్యార్థులు యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించబోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి లు తెలిపారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం ఈరోజు అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటిసారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ యశస్విని రెడ్డి , పాల్వాయి హరీష్ రావు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 28న ప్రారంభం మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

## బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి
## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

హైదరాబాద్ బీసీ సబ్ ప్లాన్ అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్ల కార్డ్స్ తో నిరసన కు దిగారు. ఈ నిరసన కార్యక్రమంలెఓ మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, ఎమ్మెల్యేలు పాల్గోన్నారు.

మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రతి వార్షిక బడ్జెట్ లో 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని చెప్పి మోసం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీ లను మోసం చేశారు. సిద్ధరామయ్యతో అబద్ధాలు చెప్పించి బీసీ ల ఓట్లు దండుకున్నారు. బీసీ సబ్ ప్లాన్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాది 800 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని మోసం చేశారని ఆరో?పించారు. రెండో ఏడాది 11 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి , 3 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. బీసీ లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే టైం వచ్చింది. రాబోయే రోజుల్లో బీసీఅ లే కాంగ్రెస్ ప్రభుత్వంను బొంద పెడుతారు. లోకల్ బాడీ ఎలక్షన్ లో జనరల్ స్థానాల్లో బీసీ లు గెలిచారు, అది దేనికి సంకేతమో అర్థం చేసుకోవాలి. బీసీ విద్యార్థుల కోసం, ఃఅ గురుకులాలను పెద్ద ఎత్తున ఇచ్చిన ఘనత కేసీఆర్ ది. లింగయ్య యాదవ్ ను రాజ్యసభకు పంపించారు. అనేక మంది బీసీ నాయకులకు అత్యున్నత పదవులు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది. కుల వృత్తులను ప్రోత్సహించన ఘనత కేసీఆర్ ది. 9 షెడ్యూల్ లో చేర్చకుండా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మోసం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను బీసీ లు గమనిస్తూనే ఉన్నారు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ బొంద పెట్టడం ఖాయయని అన్నారు.

## జవహార్ నగర్ పిల్లల కోసం సమగ్ర ప్రణాళిక
### రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమీషన్ సభ్యులు చందన



**మేడ్చల్ ? మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 26:**జవహార్ నగర్ లోని పిల్లలను కాపాడడమే కాకుండా వారికి బంగారు భవిష్యత్తును అందించడానికి జిల్లాయంత్రాంగం మొత్తం కలిసి కట్టుగా పని చేయాలని రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమీషన్ సభ్యులు చందన అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లోఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమీషన్ సభ్యులు సరిత, చందనలు హాజరైనారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమీషన్ సభ్యులు చందన మాట్లాడుతూ ఇటీవల మేము జవహార్ నగర్ సందర్శించడం జరిగిందని, జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో దాదాపు 100 కాలనీలు ఉన్నాయని, ఆ కాలనీలలో గరిష్టంగా అన్నీ స్లమ్ ఏరియాస్ (మురికివాడలు) ఉన్నాయని, అక్కడ పిల్లలకి కనీసం విద్య అందించలేని పరిస్థితిలో ఉన్నామన్నారు.అక్కడ పిల్లలకి మరియు పెద్దలకి సరైన ఆరోగ్య సౌకర్యాలు లేవని, పిల్లలకు కనీస విద్య కూడా అందడం లేదని అన్నారు. పిల్లలకి మనం అందించాల్సిన కనీస సౌకర్యాలు కూడా అందించలేకపోతున్నాం అని మా కమిషన్ చాలా బాధపడుతోందని అన్నారు.ఈ సమస్యలను మనం మొదటి ప్రాధాన్యతగా (ఈతితీబబి ఖతీతినీతీతిబిఎ) తీసుకోని ఒక ప్రణాళిక ప్రకారం ఒక్కొక్కటిగా చేసుకుంటూ ముందుకు వెళ్దామన్నారు. బాలల హక్కులరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళితే ఆ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలుగుతామన్నారు. ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసుకొని అన్ని శాఖలు తమ తమ విధులను అంకితభావంతో పని చేయడమే కాకుండా, ఆ పిల్లలు మన పిల్లలే అనే ఆలోచనతో చేస్తే తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించగలమన్నారు. అక్కడ ఉంటున్న పిల్లల వివరాలను సేకరించి అందులో స్కూలుకు వెళ్లని పిల్లల వివరాలను, స్కూలు మానేసిన పిల్లల వివరాలను తనకు అందించాలని సూచించారు. అదేవిధంగా అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆరోగ్యం పట్ల వారికి అవగాహన కల్పించాలన్నారు. అక్కడి పిల్లలకు కనీసం ఆధార్, బర్త్, కాస్ట్ సర్టిఫికేట్ లు లేని వారు చాలా మంది ఉన్నారని, వారికోసం అక్కడే ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి అందించాలని కీసర ఆర్డిఓను కోరారు. బాల కార్మికులు, బాల్య వివాహాలు, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్, డ్రాపౌట్ వంటి అనేక సమస్యలు అక్కడ ఉన్నాయని జిల్లాయంత్రాంగం సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధతో ఈ సమస్యలను పరిష్కరించాలన్నారు. అందుకుగాను ఏ విధంగా ముందుకువెళితే సమస్యలను పరిష్కరించగలమో అధికారులు వారి వారి అభిప్రాయాలను సలహాలను తెలియజేయాలన్నారు. చైల్డ్ లేబర్ చాలా మంది ఉన్నారని లేబర్ డిపార్ట్ మెంట్ వారిని గుర్తించి వివరాలు అందించాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ తరహాలో ఇప్పుడు కూడా ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి చైల్డ్ లేబర్ ను గుర్తించాలన్నారు. అవసరమైతే కమీషన్ ఛైర్మన్ ద్వారా సంబంధిత అధికారులకు, ఉన్నతాధికారుల దృష్టికి ఈసమస్యలను తీసుకువెళ్లి వారి సహాయ సహాకారాన్ని కూడా కోరుతామన్నారు. జిహెచ్ఎంసి, రెవెన్యూ, పోలీసు, విద్యా, వైద్య, లేబర్, మహిళ శిశు సంక్షేమ శాఖలు అన్ని సమన్వయంతో పని చేసి జవహార్ నగర్ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలని కోరుకున్నారు. అందుకుగాను తమ వంతు సహాకారం అన్ని వేళల అన్ని విధాల అందిస్తామని సభ్యులు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ జవహార్ నగర్ సమస్యను ఒక స్పెషల్ డ్రైవ్ ద్వారా అన్ని శాఖల సమన్వయంతో తప్పకుండా పరిష్కరిస్తామని అందుకు అవసరమైన పూర్తి సహాకారాన్నీ అన్ని శాఖల ద్వారా తీసుకొని విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రావతి, కీసర ఆర్డిఓ రాజేష్, డిఈఓ విజయ కుమారి, డిడబ్ల్యూఓ శారద, పోలీసు, లేబర్, వైద్య శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్పీడీసీఎల్ ఆర్టిజన్ కార్మికుల ఆందోళన

ఉప్పల్ పిఎస్ పరిధి హబ్సిగూడ టీజీఎస్పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం వద్ద టీజీఎస్పీడీసీఎల్ ఆర్టిజన్ కార్మికుల ఆందోళన,రెగ్యులర్ ఉద్యోగ హోదా ఇవ్వాలని డిమాండ్ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హబ్సిగూడ డివిజన్ టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద ఆర్టిజన్ కార్మికులు ఆందోళన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

వివిధ యూనియన్లకు చెందిన ఉద్యోగులు జాయింట్ యాక్షన్ కమిటీ (ఏంఅ)గా ఏర్పడి తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, తాము ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో సేవలందిస్తున్నప్పటికీ ఇప్పటికీ ద్వితీయ శ్రేణి ఉద్యోగులుగా చూస్తుండడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.కన్వర్షన్ విధానం ద్వారా తమను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగ హోదా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే వేతన సవరణలు చేపట్టి, ఏపీఎస్ఈబి నిబంధనలు అమలు చేయాలని, తమ అర్హతలకు అనుగుణంగా పోస్టులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికీ బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాల ఆధారంగా కొనసాగించడం సమంజసం కాదని కార్మికులు మండిపడ్డారు. తక్షణమే తమ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో జేఏసీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈనెల 30న మరోసారి అన్ని డివిజన్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 2న సర్కిల్ కార్యాలయాల వద్ద వంటా-వార్పు, ఏప్రిల్ 4న పాల్వంచ కేటీపీస్ వద్ద, ఏప్రిల్ 7న వరంగల్‌లోని విద్యుత్ భవన్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఏప్రిల్ 7లోగా ప్రభుత్వం స్పందించకపోతే, ఏప్రిల్ 8 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా "కరెంటోళ్ల సమ్మె" పేరిట పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టనున్నట్లు ఆర్టిజన్ కార్మికులు స్పష్టం చేశారు.

## జాయింట్ కలెక్టర్ ఆర్డీవో ఆదేశాల మేరకు బి. కోడూరు మండలంలో తనిఖీలు

పోరుమామిళ్ల ( బి కోడూర్ )కడప జాయింట్ కలెక్టర్. కడప డిస్ట్రిక్ట్ సప్లై ఆఫీసర్. బద్వేల్ ఆర్డిఓ వారి ఆదేశాల మేరకు తనిఖీ చేపట్టిన రెవిన్యూ అధికారులు ఈ క్రమంలో బద్వేల్ నియోజకవర్గం బి. కోడూరు మండలంలో పరిసర ప్రాంతాలలో వివిధ హోటల్లో తనిఖీలు చేసిన రెవెన్యూ అధికారులు, నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ గ్యాస్ వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు.తనిఖీ సుమారు 5 గ్యాస్ సిలిండర్ లు స్వాధీన పరచుకున్న అధికారులు.యస్ శివశంకర్ ఇబటబి, బద్వేల్ యం గీత ప్రసాద్ రెడ్డి ఈఎ, ఇంకా నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26** : జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,బెల్లంపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు గడ్డం వినోద్,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ కమిషనర్ సంపత్,చైర్ పర్సన్ దావ స్వాతి,వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో వివిధ విభాగాలలో పని చేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించాలని,ఈ మేరకు మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేందుకు డి ఎం ఎఫ్ టి నిధుల నుండి ఆటోలు అందించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సి.ఎస్.ఆర్.నిధుల నుండి 2 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు,మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని,విద్యుత్ బిల్లులు తగ్గించే ఆలోచనలో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో నిరంతరం త్రాగునీటిని సరఫరా చేసేందుకు పనులు కొనసాగుతున్నాయని,ముల్కల్ల నుండి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మున్సిపల్ పరిధిలోని వార్డులలో సిబ్బంది కొరత ఉన్నట్లయితే సమకూర్చుకునేందుకు పాలకవర్గం సమన్వయంతో చర్యలు తీసుకోవచ్చని,ప్లాస్టిక్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం విక్రయించి మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో షాపులు తీసుకున్న వారి వద్ద నుండి అద్దె క్రమం తప్పకుండా వసూలు చేయాలని,ఖర్చులు తగ్గించి ఆదాయం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ 32 కోట్ల 42 లక్షల రూపాయల అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని, ఇందులో 4 కోట్ల 77 లక్షల రూపాయలు సాధారణ ఆదాయం ( గ్రాంట్లు కాకుండా),26 కోట్ల 28 లక్షల రూపాయల గ్రాంట్లు, 81 లక్షల రూపాయల డిపాజిట్లు, అడ్వాన్సులు, 55 లక్షల రూపాయల నిలువ ఉంటుందని తెలిపారు.బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ... బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో 1 సంవత్సర కాలంలో మురికివాడలను పూర్తిగా అభివృద్ధి చేసే విధంగా అందరి సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, మున్సిపల్ పరిధిలోని పారిశుద్ధ్యం,ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంపై పాలకవర్గ సభ్యులు జవాబుతారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని రంగాలను అభివృద్ధి చేసే విధంగా బడ్జెట్ కేటాయించడం జరుగుతుందని,ఆయా కేటాయింపుల ప్రకారంగా నిధులను వినియోగించి అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అర్హత గల ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డుల కౌన్సిలర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామలోరి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**కళ్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు.**


**పట్టువస్త్రాల సమర్పణ.- ఇల్లందకుంట ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రణవ్.**

**రైస్ మిల్లర్లు,పారాబాయిల్డ్ మిల్లర్లు,కాటన్ మిల్లర్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.**

**భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.**

**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 26**అపర భద్రాద్రిగా పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఇల్లందకుంటలో జరిగే కళ్యాణానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలవపందిళ్ళు త్రాగు నీటి వసతి కల్పించామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి,కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్,హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్,ఆలయ ఈఓ సుధాకర్, చైర్మెన్ రామారావు, డైరెక్టర్లు,స్థానిక అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్యాణానికి సుమారు లక్ష మంది హాజరవుతారనీ అంచనా వేశామనీ జమ్మికుంట నుండి





ఇల్లందకుంట వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు.జమ్మికుంట రైస్ మిల్లర్లు,కాటన్ మిల్లర్ల ఆధ్వర్యంలో ఉచిత మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని,భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కళ్యాణానికి మంత్రి పొన్నం హాజరై ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు.కళ్యాణానికి వచ్చే వాహనదారులకు పార్కింగ్ సంబంధించి పోలీసు శాఖ అధికారులు ఇప్పటికే మార్కింగ్ ఇచ్చారని అందరి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం.వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని భక్తులకు ప్రతి సంవత్సరం రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## లక్షెట్టిపేట పాత తాలూకానె,కొత్త అస్సెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి.

**సీపీఐ(ఎమ్ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శంకరి సత్యం డిమాండ్.**




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పాత తాలూకానె,కొత్త అస్సెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి.సీపీఐ(ఎమ్ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శంకరి సత్యం అన్నారు.ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శంకరి సత్యం మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో పలు రాష్ట్ర లలో కొత్త నియోజకవర్గాలుగా ఏర్పాటు చేసుకోవాలని ప్రకటించింది.ఇందులో భాగంగానే లక్షెట్టి పేట,హాజీపూర్,దండేపల్లి,జన్నారం మండలాలను కలుపుకొని లక్షెట్టిపేట పాత తాలూకనే కొత్త అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.దాదాపు ఈ మండల్లలో ఎస్ సీ,ఎస్ టీ,బీసీ,మైనార్టీ,ఇతర కులాల లక్ష మందికి పైగా జనాభా కలిగి ఉన్న.ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందాక,నిరుద్యోగులు పొట్ట చేత పట్టుకొని ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు.కనక ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే లక్షెట్టిపేట మండలంను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో ఈ ప్రాంతాల అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని లక్షెట్టిపేట నియోజకవర్గం ఏర్పాటు అయ్యేంత వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టిజిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ 1 రాజీవ్ నగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అధికారులతో కలిసి పారిశుధ్యం, అభివృద్ధి పనుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా





అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనలకు లోబడి త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగు కాలువ సమస్య, పట్టణ ఆరోగ్య ఉప కేంద్రంలో నెలకొన్న సమస్యలు,ఇంటి పైనుండి విద్యుత్ తీగలు వెళ్లడంతో నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతుందని ప్రజలు జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు త్రాగునీరు,వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలకవర్గ అత్యవసర సమెవేశం.. 32 అంశాలు ఆమోదించిన పాలకవర్గం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 26**జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం అత్యవసర సమావేశం కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశపెట్టిన వేసవి కాలంలో నీటి ఎద్దడిని పరిష్కరించేందుకు బోర్ ల రిపేర్, వాటర్ ట్యాంక్ ల ఏర్పాటు, పారిశుధ్య, వాటర్ సప్లై , ఆఫీస్ సిబ్బంది 2026-27 ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపు, అన్ని పార్క లలో లైటింగ్ ఏర్పాటు,స్ట్రీట్ లైట్స్ కోనోగోలు,హమాలి సంఘనీ కార్మికులకు టాయిలెట్ బ్లాక్ ఏర్పాటు చేయుట వంటి 32 అంశాలను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ లు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు తెలిపిన వార్డులలో ఉన్న సమస్యలను, పారిశుధ్య కార్మికులు వార్డుకు ఇద్దరు కాకుండా మూడు వార్డుల కార్మికులను ఒకే సారి గ్యాంగ్ వర్క్ కేటాయించి వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లి, వార్డులలో పేరుకుపోయిన ప్రతి సమస్యను పాలకవర్గం సమక్షంలో పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ముంతాజ్ అలీ ఎ డి అహ్మద్ , మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జె.ఏ.ఓ. రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టీపీఓ శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక ,సీనియర్ అసిస్టెంట్ వాణి, ఆర్ ఐ భాస్కర్ ఎస్ ఐ మహేష్ , మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు పలువురు

## జడ్పీ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే వసంత ఎన్టీఆర్ జిల్లా

జి.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్కూల్ టీచర్లు, సిబ్బందితో కలిసి వంట గదిని, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేసారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డుల నిర్వహణను నిశితంగా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసారు. కూరలో ఉప్పు కాస్త ఎక్కువైందని గుర్తించి, రుచి విషయంలో జాగ్రత్తగా ఉండాలని వంట నిర్వాహకులకు సూచించారు. ఎమ్మెల్యే సూచనలపై ఇకపై పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని వంట నిర్వాహకులు తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన, శుచికరమైన ఆహారం అందించడంలో అలసత్వం వహించవద్దని అధికారులకు ఆదేశించారు

## మృతుని కుటుంబానికిఎస్ కే ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 26(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల పరిధిలోని బూచన్ పల్లి గ్రామానికి చెందిన తురుమామిడి సరోజమ్మ ఇటీవల మరణించిన విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎస్ కె ఎస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ గ్రంథా లయ చైర్మన్ సన గారి కొండల్ రెడ్డి అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబానికి 5000 రూపాయలు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యు రవీందర్ ,మాజీ సర్పంచ్ సామ నర్సింహారెడ్డి ,గ్రామ కమిటీ అధ్యక్షుడు జన్మల మహేందర్ ,ఉప సర్పంచ్ బాక్కుద్దీన్ ,నాయకులు రఘుపతి రెడ్డి ,కందడి శ్రీనివాసరెడ్డి ,తురుమామిడి రాములు, తురుమామిడి పద్మారావు, బిల్లిపురం రాజు , రంగయ్య,తదితరులు ఉన్నారు.

## తుమ్మలపల్లిలో ఎంపీ నిధులతో సిసి రోడ్లు మంజూరు వికారాబాద్ దిశా కమిటీ -మెంబర్ వడ్ల నందు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 26(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండలం లోని తుమ్మలపల్లి గ్రామంలో చేవెళ్ల ఎంపి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,ఎంపి నిధుల నుండి మరియు VBGRAM G/NREGS ల నుండి 10 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన గ్రామ సర్పంచ్ రాజు , అధ్వర్యంలో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చెయ్యడం జరిగింది, ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా దిశా కమిటీ మెంబర్ మరియు వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు ,బిజెపి మర్పల్లి మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి ,బిజెపి జిల్లా నాయకులు లక్ష్మణ్ గారు ,మండల ప్రధాన కార్యదర్శి శ్రీమంత్ కుమార్,సీనియర్ నాయకులు బలరాం గౌడ్,భద్రాన, గణేష్ ,పంచాయతీ వార్డు సభ్యులు మరియు ఉప సర్పంచ్ , నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## రామగుండం కమిషనరేట్ పరిదిలో సరిపడా ఇంధన నిల్వాలు

### అవసరానికి మించి నిల్వ చేయొద్దు
### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్,పెద్దపెల్లి పరిధిలో పెట్రోల్, డీజిల్‌కు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురై ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్‌తో పాటు క్యాన్లు,వాటర్ టిన్‌లలో కూడా ఇంధనం నింపించుకుంటున్నారని తెలిపారు.దీంతో అనవసర రద్దీ ఏర్పడి సరఫరా వ్యవస్థకు అంతరాయం కలుగుతున్నదని పేర్కొన్నారు.రామగుండం కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని చెప్పారు.ఎటువంటి కొరత పరిస్థితి లేదని స్పష్టం చేశారు.ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని,అలా చేయడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని సూచించారు.సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని,నిర్ధారించని సమాచారాన్ని పంచుకోవడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు.కమిషనరేట్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని,వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

## నేడు భక్తులకు మున్నూరు కాపు తాలూకా సంఘం వారిచే అన్నప్రసాద పంపిణీ...




శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ లోగల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరిగే శ్రీరామనవమి కళ్యాణోత్సవం అనంతరం దర్శించుకున్న భక్తులందరికీ నాగర్ కర్నూల్ తాలూకా మున్నూరు కాపు సంఘం వారిచే అన్నప్రసాద పంపిణీ ఏర్పాటు చేసినట్లు సంఘం తాలూకా అధ్యక్షుడు తీగల సుభాష్ , కార్యదర్శి పాలమూరు సతీష్ ,కోశాధికారి తీగల జగదీష్ లు తెలిపారు. అధ్యక్షుడు తీగల సుభాష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా శ్రీరామ నవమి పురస్కరించుకొని టీటీడీ కల్యాణ మండపంలో భక్తులందరికీ అన్న ప్రసాదం పంపిణీ ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం 6వేల మంది పైగా భక్తులకు సంపూర్ణ అన్నప్రసాద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.భక్తులు సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించాలని వారు కోరారు.మరిన్ని వివరాలకు 9985221162, 9966671731లో సంప్రదించాలన్నారు.

## విజయవాడలో కోర్టుకు హాజరైన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్

విజయవాడ: గోరంట్ల మాధవ్ గురువారం విజయవాడ కోర్టుకు హాజరయ్యారు. తనపై నమోదైన కేసు సంబంధంగా న్యాయస్థానంలో విచారణకు హాజరైన ఆయన, కోర్టు ఆదేశాల మేరకు హాజరు నమోదు చేసుకున్నారు.కోర్టు ప్రాంగణానికి వచ్చిన గోరంట్ల మాధవ్‌కు పోలీసులు భద్రత కల్పించారు. కేసుకు సంబంధించిన తదుపరి విచారణను కోర్టు మరో తేదీకి వాయిదా వేసినట్లు సమాచారం.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన గోరంట్ల మాధవ్, న్యాయవ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. నిజం వెలుగులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## వేసవికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

### (సి.హెచ్.ప్రతాప్)

భారత వాతావరణ విభాగం రాబోయే త్రైమాసికంలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెలువరించిన హెచ్చరికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ఉష్ణతరంగాల తీవ్రత అధికంగా ఉండే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఉష్ణోగ్రతల పెరుగుదల కేవలం మానవ ఆరోగ్యంపైనే కాకుండా వ్యవసాయం, పశుసంపద, పర్యావరణ వ్యవస్థలపై చూపే బహుముఖ ప్రభావాలను విశ్లేషించి శాస్త్రీయమైన ముందస్తు చర్యలు చేపట్టడం అనివార్యం.ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వాలు తక్షణమే కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరంతర తాగునీటి సరఫరాను నిర్ధారించడంతో పాటు ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ప్రాథమిక బాధ్యత. వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్న కూలీలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మధ్యాహ్న సమయాల్లో ఆరుబయట పనులను నియంత్రించడం, పాఠశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయాల పనివేళలను సవరించడం ద్వారా ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించవచ్చు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను సిద్ధంగా ఉంచడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించవచ్చు.ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన పశుసంపద సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి. వేసవిలో పశువులకు అవసరమైన మేత, నీరు కొరత లేకుండా చూడాలి. పశువుల పాకలలో గాలి ప్రసరణ బాగుండేలా చూడటం, సామూహిక నీటి తొట్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు పశువుల ఉత్పాదకత దెబ్బతినకుండా కాపాడతాయి. పశువైద్యులు గ్రామాల్లో పర్యటించి ఎండల వల్ల కలిగే వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించాలి.వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించే ముప్పు ఎక్కువగా ఉంటుంది. అటవీ ప్రాంతాల్లో 'ఫైర్ లైన్స్' ఏర్పాటు చేయడం, నిరంతర గస్తీ ద్వారా కార్చిచ్చులను అదుపు చేయవచ్చు. విద్యుత్ వినియోగం పెరగడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు వేడెక్కి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున విద్యుత్ శాఖ తనిఖీలు ముమ్మరం చేయాలి. పట్టణీకరణ పెరిగిన ప్రాంతాల్లో 'హీట్ ఐలాండ్' ప్రభావాన్ని తగ్గించడానికి స్వల్పకాలికంగా నీడ నిచ్చే తాత్కాలిక కట్టడాలు, దీర్ఘకాలికంగా హరితహారం వంటి కార్యక్రమాల ద్వారా పచ్చదనాన్ని పెంచడం మేలు చేస్తుంది. స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో విపత్తు నిర్వహణ విభాగం అప్రమత్తంగా వ్యవహరించినప్పుడే ఈ విపరీత వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడం సాధ్యమవుతుంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఇటువంటి ముందస్తు వ్యూహాలు కేవలం ఉపశమన మార్గాలే కాకుండా ప్రజల జీవన భద్రతకు రక్షణ కవచాలుగా నిలుస్తాయి.

## బ్యాంకు రుణాల మంజూరు వేగవంతం చేయాలి.

### అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించాలి.
### జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ :: దివాకర టిఎస్.



**మలుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 26.** ములుగుజిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాల మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్ సంబంధిత బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్ ఐటీడీఏ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకు అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ పిఓ దివాకర టిఎస్ వివిధ ప్రభుత్వ పథకాలకు మంజూరైన రుణాల పురోగతిని సమీక్షించారు.వ్యవసాయం, విద్య, స్వయం ఉపాధి రంగాలకు బ్యాంకర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జాప్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందజేయాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల రుణాలు బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రుణ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడి ఉన్న బ్యాంకులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు.జిల్లా ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకంగా ఉంటుందని సామాన్య ప్రజలకు, రైతులకు బ్యాంకులు అండగా తోడ్పాటును అందించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏ పి ఓ వసంత రావు, ఎస్ డి సి ప్రతాప్, డి డి జనార్దన్, ఎస్ ఓ రాజ్ కుమార్, వివిధ బ్యాంకు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం నుంచి ఏటూరు నాగారం రామాలయానికి సీతారామచంద్ర కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 26** ఏటూరు నాగారం ప్రాచీన దేవాలయమైన సీతారామచంద్రస్వామి దేవాలయం ఎంతో మహిమగల రామాలయం ప్రతిఏటా సీతారామచంద్ర కళ్యాణానికి భద్రాచలం నుంచి ముత్యాల తలంబ్రాలు ఈ రామాలయానికి రావడం ఆనవాయితీగా జరుగుతున్న సంప్రదాయం 27 శుక్రవారం జరుగుశ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా భద్రాచలం నుంచి ముత్యాల తలంబ్రాలను మహిళలు మరియు రామాలయం కమిటీ సభ్యులు డీజే సప్పులతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. అర్చకులు ఎల్లప్పుడూ నాగేశ్వరావు శర్మ, తదితరులు పాల్గొన్నారు

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.. ఆచూకీ కోసం పోలీసుల ఆరా..



**కూకట్పల్లి (ప్రజాబలం ) మార్చ్ 26:**?బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద గురువారం ఒక అజ్ఞాత వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మస్జిద్ రోడ్డు డివైడర్ సమీపంలో శవం పడి ఉందన్న సమాచారంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు.?మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు, మృతుడి వయస్సు 45-50 ఏళ్ల మధ్య ఉంటుందని, అతను తెలుపు రంగు బనియన్ ధరించి ఉన్నాడని వెల్లడించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, మృతుడిని గుర్తించిన వారు వెంటనే 8712663209 లేదా 87126 63200 నెంబర్లను సంప్రదించాలని సీఐ నర్సింహా రాజు కోరారు.

## నిర్భయ నిధులతో మహిళల భద్రతకు పెద్దపీట వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 26** ములుగుగురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మహిళలు మరియు బాలికల రక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిర్భయ నిధి పథకం ద్వారా ములుగు జిల్లాలో "ఇన్‌క్లూజివ్ సిటీస్ ఫర్ ఉమెన్ అండ్ గర్ల్స్" పైలట్ ప్రాజెక్ట్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని తమ ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా భద్రతా ప్రమాణాలను పెంచడంపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ములుగు జిల్లాలోని మహిళలు, బాలికలు మరింత సురక్షితమైన సౌకర్యవంతమైన అవకాశాలను కలిగి ఉండేందుకు గాను పింక్ ఆటోస్ సౌకర్యాలను కల్పించడం, జన సమూహ కూడలిలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు,వివిధ వృత్తులలో పనిచేస్తున్న బాలింత మహిళలు, వారి శిశువుల భద్రత, పరిరక్షణకై పని ప్రదేశాలలో ప్రత్యేక క్రెష్ సెంటర్ల ఏర్పాటు, డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి, జిల్లాలోని ప్రధాన పర్యాటక ప్రదేశాలైన మేడారం, లక్నవరం, రామప్ప, బోగత, మల్లూరు ఒ దేవాదుల మొదలైన పర్యాటక కేంద్రాలలో అన్ని సౌకర్యాలతో కూడిన ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ అంశాలతో కూడిన సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్ట్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉండగా వెంటనే ప్రతిపాదనలను చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి డబ్ల్యు ఓ ప్రేమలత, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, ఆర్టీవో శ్రీనివాస్, డి ఎం సి రమా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల రేపటి భవిష్యత్తు కోసం రెండు కీలక పథకాలు పోషకాహారంతో విద్యకు బలమైన పునాది



**ఏటూర్ నాగారం మార్చి 26 ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి** విద్యార్థుల ఆరోగ్యం, చదువు సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం 2026?27 విద్యా సంవత్సరం నుంచి రెండు ముఖ్యమైన పోషకాహార పథకాలను ప్రవేశపెట్టేందుకు నిర్ణయం తీసుకుంది. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడం జరుగుతుందనీ ఏటూరు నాగారం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త గా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 2 గొప్ప పథకాలు ప్రవేశ పెట్టడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు "బ్రేక్‌ఫాస్ట్ పథకం", అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు "మధ్యాహ్న భోజన పథకం"ను విస్తరించనుంది.బ్రేక్‌ఫాస్ట్ పథకం రోజుకు శక్తివంతమైన ప్రారంభంఈ పథకం కింద ప్రతి విద్యార్థికి ప్రతిరోజూ అల్పాహారం అందించబడుతుంది. వారానికి మూడు రోజులు పాలు, మిగతా మూడు రోజులు రాగి జావ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ చర్యతో పాఠశాలకు ఖాళీ కడుపుతో వచ్చే పిల్లల సంఖ్య తగ్గి, వారి దృష్టి చదువుపై కేంద్రీకృతమవుతుందని అన్నారు.ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంఇప్పటివరకు పాఠశాల స్థాయిలో మాత్రమే ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఇప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల వరకు విస్తరించనున్నారు.ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎక్కువ సమయం కాలేజీల్లో గడుపుతుండటంతో, వారికి సమయానికి పోషకాహారం అందించడం ద్వారా చదువు సామర్థ్యం పెరుగుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. రెండు పథకాలు?విద్యార్థులు ఆకలితో తరగతుల్లో ఉండకుండా చూడటంపేద, మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడంపోషకాహార లోపం నివారించడంచదువుపై దృష్టి పెంపొందించడండ్రాప్‌అవుట్ రేటును తగ్గించడంవిద్యార్థులకు కలిగే ప్రయోజనాలు శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది మెదడు అభివృద్ధి, జ్ఞాపకశక్తి పెరుగుతుంది తరగతిలో చురుకుదనం పెరుగుతుంది పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తగ్గే అవకాశంప్రభుత్వ అభిప్రాయం"ఈ వయసులో తీసుకునే పోషకాహారం విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. అందుకే మానవత కోణంలో ఈ రెండు పథకాలను ప్రవేశపెడుతున్నాం. విద్యార్థుల ఆరోగ్యం, విద్య రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తున్నాం" అని ప్రభుత్వం స్పష్టం చేసింది., ఈ రెండు పథకాలు తెలంగాణలో విద్యా రంగానికి కొత్త దిశను చూపించనున్నాయి. పోషకాహారం మంచి చదువు అనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు అభిప్రాయపడుతున్నారు.

## అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం రక్తహీనత గర్భిణిని కాపాడిన సిబ్బంది



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధిఏటూర్ నాగారం మార్చి 26** ములుగు జిల్లా, వాజేడు మండలంప్రాథమిక, ఏరియా ఆసుపత్రుల్లో చేయలేని ప్రసవాన్ని అంబులెన్స్ సిబ్బంది సాహసంగా నిర్వహించి తల్లి, శిశువును సురక్షితంగా కాపాడిన ఘటన ములుగు జిల్లాలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తేవాజేడు మండలం దూలాపురం గ్రామానికి చెందిన గిరిజన మహిళ మోడెం సమ్మక్క (30) ఐదో కానుపుతో గర్భిణిగా ఉంది. నవమాసాలు నిండడంతో తీవ్ర పురిటి నొప్పులు రావడంతో స్థానిక ఆశా వర్కర్ సహాయంతో అంబులెన్స్‌కు సమాచారం అందించారు.మొదట వాజేడు ప్రాథమిక ఆసుపత్రికి తరలించగా, ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ వైద్యులు పరీక్షించగా గర్భిణికి కేవలం 6 శాతం మాత్రమే రక్తం (తీవ్ర రక్తహీనత) ఉండటం, ఉమ్మనీరు కూడా తగ్గిపోవడంతో ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు.ఈ క్రమంలో అంబులెన్స్‌లో తరలిస్తుండగా గోవిందరావుపేట సమీపంలో ఆమెకు పురిటి నొప్పులు తీవ్రంగా పెరిగాయి. పరిస్థితిని అంచనా వేసిన ఈఎంటీ టెక్నీషియన్ శివలింగం ప్రసాద్ వెంటనే చాకచక్యంగా అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించారు.ఆర్‌సీపీ డాక్టర్ మౌనిక మార్గదర్శకాల్లో, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణికి సురక్షితంగా సుఖ ప్రసవం జరిపి, ఆరోగ్యవంతమైన మగ శిశువుకు జన్మనిచ్చేలా చేశారు. అనంతరం తల్లి, శిశువుకు అవసరమైన గ్లూకోజ్, మందులు అందించి ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యులకు అప్పగించారు.ఈ ఘటనలో అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ శివలింగం ప్రసాద్, పైలట్ యాకూబ్ పాషా, ఆశా వర్కర్ శ్రీదేవి కీలక పాత్ర పోషించారు.తీవ్ర రక్తహీనత, క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రాణాలను కాపాడిన అంబులెన్స్ సిబ్బందిపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## మేడారంలో బాలుడి కాలు పై కుప్ప కూలిన రాతి కట్టడం





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 26** మేడారం ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర జనవరి 27 నుంచి 31 వరకు జరిగిన ఈ వన జాతరలో 250 కోట్లు పైగా వెచ్చించి నిర్మితం చేసిన మేడారం జాతర పనులపై టిఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు జాతర జరిగి రెండు నెలలు ముగియక ముందే ఊడి పడుతున్న రాతి కట్టడాలు వీటిని నిర్మించడానికి మంత్రులు అధికారులు రాత్రి పగలు కష్టపడిన ఉపయోగం లేకుండా పోయింది కమీషన్ల పేర్లతో నాసిరకంగా నిర్మితమైన రాతి కట్టడాలు నిర్మించారని ఏ క్షణాన ఏమి జరుగుతుందో అనే ఆలోచనలో భక్తులు నిన్న సాయంత్రం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధ బోయిన రమేష్ కుమారుడు యువన్ 6 సంవత్సరాలు తల్లుల గద్దెల ప్రగాణం లో ఆడుకుంటుండగా అకస్మాత్తుగా రాతి కట్టడాలు పిల్లోడి కాలుపై పడి కాలికి తీవ్ర గాయాలు గాక రెండు వైపులా కాలు విరిగినట్టు వైద్యుడు తెలపడంతో వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు ఈ పరిస్థితి ఇలా ఉండగా తల్లులను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తల్లులను దర్శించుకుంటున్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అధికారులు రాతి కట్టడాలను పరిశీలించి ఏ ప్రాంతమైన ప్రమాదంగా ఉందో ముందుగా గుర్తించి దానిని తీసివేసి భక్తుల ప్రాణాలు కాపాడాలని వేడుకుంటున్నారు

## ప్రాథమిక పాఠశాల ఘణాపూర్ లో వీడుకోలు సమావేశంలో మండల విద్యాధికారి.



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 26 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** 26-03-2026 గురువారం మర్పల్లి మండలం మొదటగా మండల విద్యాధికారి అశోక్ ప్రాథమిక పాఠశాల జెమ్ షెడపూర్ ను సందర్శింశారు అక్కడ స్కూల్స్ రికార్డు లు పరిశీలించి పిల్లల యొక్క సమర్థ్యలు రైటింగ్ రిడింగ్ లో తెనుగు ఇంగ్లీష్ మరియు గణితం లో పిల్లల సమర్థ్యలు పరసిలించి ఆతరువాత ఘణాపూర్ ప్రాథమిక పాఠశాల 5 వ తరగతి విద్యార్థుల విడుకోలు సమావేశం పాలుగోనారు విడుకో సమావేశం ఘనంగా జరిగింది. విద్యార్థులు తమ 5 సంవత్సరాల జ్ఞాపకాలు స్మృతి చేసుకున్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. చైర్మన్ మాట్లాడుతు మన పాఠశాల నుండి మండల విద్యాధికారిగా ఎదిగిన అశోక్ ఆదర్శంతో అంతకుమించి ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉపాధ్యాయులు మంచి క్రమశిక్షణతో లక్ష్యాలను అందుకోవాలని సందేశలిచ్చారు ఎంఈఓ బి అశోక్ మాట్లాడుతూ చదువంటే కేవలం అక్షర జ్ఞానం తో పాటు ఆట పాటలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడమని, భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలి అని, దానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు, సమాజం తోడ్పాటు అందించాలని కోరారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శ్రీ హనుమత్ సంకల్ప మహా శోభ యాత్ర




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26 : మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** మంచిర్యాల శాసన సభ్యులు ప్రేమ్ సాగర్ రావు,వారి ధర్మపత్ని సురేఖ అమ్మ గార్ల అధ్వర్యంలో దండేపల్లి మండల హనుమాన్ దీక్ష స్వాములచే శ్రీ హనుమత్ సంకల్ప మహా శోభ యాత్ర చేపట్టినారు.కొన్ని అత్యవసర కారణాల వల్ల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హజరు కలేకపోయినారు.కావున ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సురేఖ అమ్మ హజరు వారు మాట్లాడుతూ...ఆంజనేయ స్వామి యొక్క అనుగ్రహం అందరి పై వుండి సంతోషంగా ఉండాలని వెదు కున్నరు.అంతకుముందు మ్యదరిపేట నుండి బారి ర్యాలీ నిర్వహించారు.హనుమాన్ యొక్కరథంను ఏర్పాటు చేశారు.భక్తులు పర్వశ్యం తో నాట్యం చేశారు.ర్యాలీగా లక్షెట్టిపెట లోని పంక్షన్ హాల్ కు చేరుకుని చాలీసా పారాయణము చేసినారు.బజన పాటలతో హోరెత్తించారు.అనంతరం స్వాములు బీక్ష చేసినారు.ఈ కార్యక్రమం పంచాయతీ రాజ్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,డిసిసి ఉపాధ్యక్షుడు ముద్దసాని వేణు,ఆర్ టీ ఎ ఏ నెంబర్ అంకతి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ ముత్తె నారాయణ,ముత్యాల శ్రీనివాస్,మొటపలుకుల గట్టయ్య, సీనియర్ నాయకులు గడ్డం రామ్ చందర్,యూత్ నాయకులు ఆకుల దుర్గ ప్రసాద్,సుద్దపల్లి వేంకటేష్,గోపతి తిరుపతి,రమేష్,వివిధ గ్రామాల స్వాములు,విధంగా గ్రామల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కొట్టుకున్నారు కుర్చీలకు ఎసరు తెచ్చుకున్నారు

బద్వేలు నీటిపారుదల శాఖ లో ఇంచార్జ్ డి ఈ గా పనిచేస్తున్న వేణుగోపాల్ రెడ్డి కడప నీటిపారుదల శాఖ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ప్రణీత్ రెడ్డి ఇటీవల కడప కార్యాలయంలో కొట్టుకున్నారు చొక్కాలు చిరిగేలా ఇద్దరు కొట్టుకున్నారు అనంతరం వేణుగోపాల్ రెడ్డి ఫిర్యాదు మేరకు పరిణీత్ రెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారు అదే సమయంలో అతను వైద్య చికిత్సల కోసం కడప రిమ్స్ లో చేరారు ఈ ఈ విషయంపై ఎస్పీ కి తెలియజేశారు ఈ మొత్తం వివాదం తీవ్ర విమర్శలకు దారి తీసింది కార్యాలయంలో కొట్టుకోవడంతో ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించారు ఇద్దరిపై చర్యలు తీసుకోవడంతో పాటు అందుకు దారి తీసిన పరిస్థితులపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు కదిలిన ఇద్దరు స్థానాలు నీటిపారుదల శాఖ రెగ్యులర్ సర్కిల్ ఈ ఈ పరిధిలోని ప్రొద్దుటూరు సబ్ డివిజన్ బద్వేలు ప్రాంత ఇన్చార్జి డి ఈ గా వేణుగోపాల్ రెడ్డి విధులు నిర్వహిస్తున్నారు ఈ ఈ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ప్రణీత్ రెడ్డి పనిచేస్తున్నాడు ఘటన నేపథ్యంలో వేణుగోపాల్ రెడ్డి ని డి ఈ స్థానం నుంచి తొలగించి వెల్లిగళ్ళు విభాగం రాయచోటి డివిజన్ కు జేఈగా బదిలీ చేశారు ప్రణీత్ రెడ్డి నీ కడప రెగ్యులర్ ఈఈ కార్యాలయం నుంచి అన్నమయ్య డివిజన్ రాజంపేటకు పంపారు బద్వేలు డివిజన్ కు సంబంధించి వెల్లిగల్లు డి ఈ రమణయ్య ను ఇంచార్జి గా నియమించారు

# తాండూరులో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ విక్రయాలు గుట్టురట్టు.

## బీదర్ కేంద్రంగా సాగుతున్న తయారీపై వికారాబాద్ టాస్క్ ఫోర్స్ దాడులు.



**తాండూరు ప్రజాబలం ప్రతినిధి:** తాండూరు పట్టణంలో పాత కూరగాయల మార్కెట్లో రేపాల శ్రీధర్ అనే వ్యాపారి కల్తీ అల్లం విక్రయాలు చేపడుతున్నట్లు సమాచారం అందింది. జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాష బృందం దాడులు నిర్వహించారు. వ్యాపారి నుంచి 40 కేజీల కల్తీ అల్లం స్వాదీనం చేసుకున్నారు. ఎక్కడి నుంచి తీసుకవస్తున్నారని విచారించగా కర్ణాటకలోని బీదర్ జిల్లాకు చెందిన యర్రమల్లి గిరిధర్ అనే వ్యక్తి తయారు చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. వెంటనే బీదర్లోని అతని హోల్సేల్ షాపుపై దాడి చేసి, అక్కడ నిల్వ ఉంచిన మరో 560 కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టు సీజ్ చేశారు. వారితో పాటు కల్తీ అల్లం రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని(ఐం 39 9028) కూడా సీజ్ చేశారు. ఈ మేరకు నిందితులు యర్రమల్లి గిరిధర్ (తయారీదారు, బీదర్), రేపాల శ్రీధర్ (విక్రేత, తాండూరు)లపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ స్నేహా మెహ్రా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటూ, లాభార్జనే ధ్యేయంగా కల్తీ పదార్థాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు ఆహార పదార్థాల కొనుగోలు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు

# జాతీయ రహదారి విస్తరణలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26 :** జాతీయ రహదారి 63 విస్తరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం తిమ్మాపూర్ ప్రాంతంలో ఆర్మూర్ నుండి చంద్రాపూర్ జాతీయ రహదారి 63 పనులను మండల తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అభివృద్ధిలో భాగంగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణ పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మందమర్రి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగులతో కలిసి పరిశీలించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,అంతర్గత రహదారులు,మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు.ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి,పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని,మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను నిబంధనలకు లోబడి చేపట్టేలా అవగాహన కల్పించాలని,నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.నివాసాల నుండి సేకరించిన చెత్తలో ఉపయోగకరమైన వాటిని వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ ఏప్రిల్ 2న జరిగే శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర ర్యాలీని విజయవంతం చేయాలని విహెచ్పి కేంద్ర అధికార ప్రతినిధి రావి నూతల శశిధర్ రావు పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ వివేకానంద జిల్లా బజరంగ్దళ్ ఆధ్వర్యంలో కర్మాంగట్లోని హరిహర క్షేత్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా వీరు మాట్లాడుతూ ఏప్రిల్ 2న జరిగే హనుమాన్ శోభాయాత్ర లో ప్రతి ఒక్క హిందూ బంధు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎఇందుకోసం ఉదయం 8 గంటల వరకు ఆంజనేయ స్వామి ఆలయానికి ప్రతి ఒక్కరు చేరుకోవాలని కోరారు. ఈ శోభాయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈ శోభాయాత్రకు సంబంధించి పోలీసులకు సమాచారం ఇచ్చామని మాకు ఏలాంటి అనుమతులు అవసరం లేదని శశిధర్ రావు తెలిపారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టుల




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి 26** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టుల అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డి వై ఎఫ్ ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు వడ్లూరి కిషోర్ అన్నారు. గురువారం రోజున డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ నోటిఫికేషన్ వెయ్యాలని ఎన్నికల్లో యువతకు ఇచ్చిన నిరుద్యోగ భృతి అమలు చేయాలని చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తే ముందస్తుగా అరెస్టు చేయడం సరైనది కాదని జమ్మికుంటలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు వడ్లూరి కిషోర్ ను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బడ్జెట్లో యువతకు నిధులు కేటాయించకుండా వాటిని అమలు చేయాలని ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేయడం సరైనది విధానం కాదని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున యువతను సమీకరించి వారి సమస్యలు పరిష్కరించడానికి పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు.

# రూ.5 లక్షల్లోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం. కేవలం మూడు నెలల్లోనే పనులన్నీ పూర్తి.

## 400 చదరపు ఫీట్లలో జిల్లాలోని ఆయా మండలాల్లో 11 మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించిన గృహ నిర్మాణ శాఖ.

## ఆధునిక సాంకేతికతో ఫిల్లర్ రూఫింగ్ విధానంలో స్లాబ్ నిర్మాణం.

## సొంత ఇంటి కల నిజం చేసుకోవాలనుకునే అర్హులకు సదవకాశం

**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -26(ప్రజా బలం ప్రతినిధి)**ఇల్లు లేని వారి సొంత ఇంటి కల నిజం చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతుంది. మోడల్ హౌస్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించింది. 400 చదరపు ఫీట్లలో రూపాయలు ఐదు లక్షలతో ఇల్లు పూర్తవుతుందని స్పష్టం చేసింది గృహ నిర్మాణ శాఖ. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతోనే నూతన సాంకేతికత, అద్భుతమైన డిజైన్ లో స్లాబ్ తో ఇందిరమ్మ ఇల్లు పక్కాగా నిర్మించింది.ప్రజా ప్రభుత్వం అర్హులైన వారి సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. నిర్దేశించిన 400 నుంచి 600 చదరపు ఫీట్ల వరకు నిర్మించుకోవచ్చని, వారికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడతల్లో నిర్మాణానికి అనుగుణంగా నేరుగా లబ్ధిదారు బ్యాంక్ ఖాతాలో జమ అయ్యేలా ఏర్పాట్లు చేసింది. పేదలకు 400 చదరపు ఫీట్లలో రూపాయలు ఐదు లక్షలు ఇల్లు నిర్మించుకునేలా స్పష్టమైన కార్యాచరణ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో గృహ నిర్మాణ శాఖ మోడల్ నిర్మాణాలను జిల్లాలో చేపట్టింది.జిల్లాలో 11 నిర్మాణాలు పూర్తి..గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 11 మోడల్ ఇందిరమ్మ మోడల్ ఇండ్లను 400 చదరపు ఫీట్లలో ఒక ప్రణాళిక ప్రకారం కేవలం మూడు నెలల కాలంలోనే రూ. ఐదు లక్షలతో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. ఇబ్బందులు దూరం చేసేందుకు కమిటీల సేవలుగృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మోడల్ హౌస్ లను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు. ప్రతి మోడల్ హౌస్ లో ఒక హాల్, బెడ్ రూమ్ దానికి అటాచ్డ్ బాత్రూం, అలాగే కిచెన్ సదుపాయాలతో ఇంటిని పూర్తి చేశారు. గోడల నిర్మాణానికి సిమెంటు ఇటుకలు వినియోగించారు. కిటికీలు, దర్వాజలు చెదలు పట్టకుండా చాలా కాలం మన్నికగా ఉండేలా సిమెంటు ఫ్రేములు వినియోగించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు సహాయం అందించేందుకు ఇందిరమ్మ కమిటీలు, హౌసింగ్, ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉన్నారు. ఇంటి నిర్మాణ సామగ్రి, ఇతర ఇబ్బందులను దూరం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ఎండాకాలం చల్లగా.. చలికాలం వెచ్చగా ..ఇందిరమ్మ మోడల్ హౌస్ లు ఎండాకాలంలో చల్లగాను.. చలికాలంలో వెచ్చగా ఉండేలా సాంకేతికతను ఉపయోగించారు. స్లాబు నిర్మాణంలో ఫిల్లర్ రూఫింగ్ విధానాన్ని వినియోగించారు. ఇందులో సాధారణ ఇళ్లతో పోలిస్తే స్లాబ్ నిర్మాణంలో 40 శాతం ఖర్చు ఆదా అవుతుంది. కాంక్రీట్, ఐరన్ తక్కువగా ఉపయోగిస్తారు. స్లాబ్ చూడడానికి కూడా ఎంతో అందంగా కనిపిస్తుంది. దీర్ఘకాలం పాటు మన్నికగా ఉండేలా..గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో రూ. 5 లక్షలలోనే ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు. నాణ్యతలో కూడా ఇలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా పూర్తి చేశారు. దీర్ఘకాలం పాటు నిలిచి ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక సహాయం లోనే ఇంటి నిర్మాణాన్ని చేశారు. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ..జిల్లాలోని అర్హులైన వారు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం ఐదు లక్షల తోనే పూర్తిచేసేలా ప్రతి మండల కేంద్రం అలాగే మున్సిపాలిటీలో హౌసింగ్ అధికారులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారు. అర్హులైన వారందరూ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకునే అవకాశం ఉంది.




# పనులను వేగవంతం చేయాలిజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26** :బాలసదనం భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో చేపట్టిన బాలసదనం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని,పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 26** మంగపేటమల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ వెంటనే సిద్ధం చేయాలని, స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సందర్శించి అభివృద్ధి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి దర్శనం కోసం అనేకమంది భక్తులు వస్తుంటారని, వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల వసతులు సౌలభ్యాలు ఆలయ అభివృద్ధి పై వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆర్చి నిర్మాణం, రోడ్డు విస్తరణ, కళ్యాణ కట్ట, కళ్యాణ మండపం, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, ఇతర ఆలయ అభివృద్ధి పనులపై త్వరితగతిన నివేదికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఆచార సాంప్రదాయాలకు ఆటంకం కలగకుండా ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్కిటెక్ బృందం, దేవాదాయ శాఖ డి ఈ రమేష్ బాబు, తాసిల్దార్ తోట రవీందర్, ఆలయ ఈవో మహేష్, ఎంపీడీవో బద్రు నాయక్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులు, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బాలయ్యకు అరుదైన గౌరవం

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అరుదైన గౌరవం అందుకున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమకు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనకు ప్రతిష్ఠాత్మక 'లైఫ్టైమ్ అచీవ్మెంట్' పురస్కారం లభించింది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైన 'అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఢిల్లీ 2026' వేడుకల్లో ఆయన ఈ అవార్డును స్వీకరించారు.ఢిల్లీలోని భారత్ మండపంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలకృష్ణ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. బాలకృష్ణతో పాటు సీనియర్ నటి షర్మిలా ఠాగూర్, దివంగత నటుడు ధర్మేంద్రకు కూడా జీవితకాల సాఫల్య పురస్కారాలను ప్రకటించారు. ధర్మేంద్ర తరపున ఆయన కుటుంబ సభ్యులు ఈ అవార్డును స్వీకరించారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, మంత్రులు కపిల్ మిశ్రా, పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, నటీమణులు హేమమాలిని, కంగనా రనౌత్, షర్మిలా ఠాగూర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

## ఈవీఎంల గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కడప, గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ భవన సముదాయంలోని ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఈ. శ్రీకాంత్ రెడ్డి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు లక్ష్మణ్ రావు(బిజెపి), జనార్దన్, జబీవుల్లా (తెదేపా), గౌస్ పీర్ (కాంగ్రెస్), ఫయాజ్ అహ్మద్(వైసిపి) డా.శ్రీనివాసులు (ఆప్), విశ్వనాథ్ (జేఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com